వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 11, జనవరి 2026 | 16 పేజీలు




16లో...

# విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తా..

భూమిపూజలో ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి




2 లో..

# మేడారం జాతరలో ప్లాస్టిక్‌కు పూర్తిస్థాయి బ్రేక్

**అటవీ ప్రాంతాన్ని కాపాడాల్సిందేనన్న మంత్రి సీతక్క**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

మేడారం జాతరలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా–శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. అటవీ ప్రాంతంలో జరిగే ఈ మహా జాతరలో ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతర అటవీ ప్రాంతంలో ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "ప్లాస్టిక్ వాడకండి – పర్యావరణాన్ని పరిరక్షించండి" అనే గోడపత్రికలు, "జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్



2 లో..

# పిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠా అరెస్ట్

వరంగల్ క్రైం జనవరి 10 ప్రభాతవార్త

వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న నిందితులను కాజిపేట్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన నిందితుల్లో పెద్దపెల్లి జిల్లాకు చెందిన కొడుపాక నరేష్ 42, వెల్పుల యాదగిరి, 32 ఇరువురు పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ గత డిసెంబర్ నెల 28వ తేదీన తెల్లవారుజామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ పైన నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమారుడైన 5 నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంగటనలో బాలుడి తండ్రి కన్నా నాయక్




2 లో..

# అభ్యర్థుల ఎంపికకు.. అభిప్రాయాల సేకరణ

**బలమైన అభ్యర్థుల ఎంపికకు కసరత్తు**

**ఒక్కో వార్డుకు ఆరుగురు ఆశావాహుల ఎంపిక**

**క్షేత్రస్థాయి సర్వే నిర్వహిస్తున్న కాంగ్రెస్**

**ఈనెల 16న తుది ఓటర్ జాబితా విడుదల**

**మున్సిపాలిటీ ఎన్నికలపై రాజకీయ పక్షాల ఫోకస్**

ప్రభాతవార్త, మహబూబాబాద్ బ్యూరో : మున్సిపాలిటీ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. రాజకీయ పక్షాలు వార్డుల కౌన్సిలర్ల ఎంపికపై దృష్టి సారించాయి. ఈనెల 16న ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామని ప్రకటించటంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ఊపందుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో పలు పార్టీల నుండి మాజీ కౌన్సిలర్లు, పలువురు నాయకులు అధికార పార్టీ వైపు మారుతున్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ అధిష్టానము ఒక్కో వార్డుకు అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో నిమగ్నమైంది. అభ్యర్థుల ఎంపికకు మున్సిపాలిటీ పరిధిలో ప్రజల అభిప్రాయాన్ని సేకరించనున్నారు. క్షేత్రస్థాయిలో సర్వే చేయనున్నారు. ఒక్కో వార్డుకు ఆరుగురు ఆశావాహులను ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ విషయమై చర్చించి నిర్ణయించారు.

మెజార్టీ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తుంది. డివిజన్, వార్డు అభ్యర్థుల ఎంపికను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ కమిటీలకు అధిష్టానం సూచించింది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్

## అభ్యర్థుల ఎంపికకు... అభిప్రాయాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చే లోపే పిసిసి అనుబంధం సంస్థలన్నింటికీ అధ్యక్షులు, ఇతర సభ్యులను నియమించడంతోపాటు కార్పొరేషన్లలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీని కూడా పూర్తి చేసేందుకు కాంగ్రెస్ చర్యలు తీసుకుంటుంది. గ్రామపంచాయతీ ఎన్నికలలో చాలాచోట్ల కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు పోటీకి నిలిచారు. మున్సిపల్ ఎన్నికల్లో సదరు పరిస్థితి ఏర్పడకుండా ముందుగానే నాయకులతో చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చేలా చూడాలని పార్టీ అధిష్టానం జిల్లా స్థాయి కాంగ్రెస్ కమిటీలను ఆదేశించింది. దీంతో ఆయా మున్సిపాలిటీల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు సమావేశాలు నిర్వహించి ఒక ఏకాభిప్రాయానికి వచ్చేలా కృషి చేస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పుర పోరులో కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మహాత్మా గాంధీ పేరును తొలగించిన విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ మరింత ఉధృతం చేయాలని నిర్ణయించింది. ఈ పథకంతో రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్న భారాన్ని కూడా ప్రచారం చేయనున్నారు. ముఖ్యంగా అభ్యర్థుల ఎంపికలో తిరుగుబాటు అభ్యర్థులు లేకుండా ఒకరిని మాత్రమే వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసేలా చూడాలని అధిష్టానము ఎమ్మెల్యేలను, జిల్లా కాంగ్రెస్ కమిటీలను ఆదేశించింది. పార్టీ నాయకుల మధ్య విభేదాలు తలెత్తకుండా సమన్వయ పరిచి ఏకాభిప్రాయానికి తీసుకువచ్చి పుర పోరులో కాంగ్రెస్ ఆధిక్యతను చాటాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశించింది. దీంతో ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు అదే పనిలో ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ పార్టీల నుండి కాంగ్రెస్లో ఎంతోమంది చేరారు. దీంతో కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్ అనేది ఉత్పన్నం కాకుండా అందరిని సమన్వయపరిచి మెజార్టీ స్థానాల్లో గెలిచేందుకు కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. అదేవిధంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు కూడా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ క్యాడర్ను మున్సిపాలిటీ ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. బిజెపి జిల్లా కమిటీ సభ్యులు కూడా మున్సిపాలిటీల పరిధిలో సమావేశాలు నిర్వహించి పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. గెలిచేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను వివరిస్తున్నారు. గెలుపు గుర్రాలపై ఆయా పార్టీల అధిష్టానాలు దృష్టి సారించాయి. పోటీ చేయాలనుకునే ఆశావాహుల సంఖ్య తీవ్రంగా ఉంది. ఇప్పటికే కొందరు తమకు టికెట్ ఇవ్వకపోతే రెబల్గా పోటీ చేస్తామని అంటుండడంతో వారిని సమన్వయపరిచే పనిలో పార్టీ నేతలు ఉన్నారు. రిజర్వేషన్లు తేలకపోడంతో సందిగ్ధత ఏర్పడింది. రిజర్వేషన్లపై వివిధ పార్టీల నేతల్లో చర్చ జరుగుతుంది. కొద్ది రోజుల్లో రిజర్వేషన్ల విషయంపై స్పష్టత రానుంది. కొందరు రిజర్వేషన్లు మారుతాయని మరికొందరు పాత రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తారని అంటున్నారు. దీంతో స్పష్టత కోసం ఎదురుచూస్తున్నారు. ఆశావాహుల సంఖ్య అధికంగా ఉండడంతో అభ్యర్థుల ఎంపిక రాజకీయ పక్షాల అధిష్టానాలకు తలనొప్పిగా మారింది. బుజ్జగింపుల పర్వం ప్రారంభించక తప్పడం లేదు. ఇది ఇలా ఉండగా మున్సిపాలిటీల ఓటర్ జాబితాలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఈనెల 4 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. మున్సిపాలిటీ పరిధిలో జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించి చర్చించారు. మున్సిపాలిటీ వార్డులలో ఓటర్ల నమోదులో చోటు చేసుకున్న పొరపాట్లపై ఫిర్యాదులను కూడా స్వీకరించి క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నారు. తప్పులన్నిటిని సవరిస్తామని ఆయా జిల్లాల కలెక్టర్లు పేర్కొన్నారు. ఈనెల 16న మున్సిపాలిటీ ల ఓటరు తుది జాబితాను ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. పోలింగ్ స్టేషన్ల వారీగా తుది జాబితాలను విడుదల చేస్తారు. ఈనెల 12న మున్సిపాలిటీల పరిధిలోని వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈనెల 13న పోలింగ్ స్టేషన్ల వారీగా ముసాయిదా జాబితాను ప్రచురించి టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 16న పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఫోటోతో కూడిన తుది జాబితాలను విడుదల చేయనున్నారు.

## మేడారం జాతరలో ప్లాస్టిక్‌కు పూర్తిస్థాయి బ్రేక్

(మొదటి పేజీ తరువాయి..)

ప్లాస్టిక్ వాడకండి" అనే కరపత్రాలను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచ ప్రసిద్ధి పొందిన మేడారం జాతర కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాదని, ఆదివాసీ సంస్కృతి, అటవీ సంపదకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇటువంటి పవిత్రమైన ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతే గాలి, నీరు, భూమి తీవ్రంగా కలుషితం అవుతాయని హెచ్చరించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు, కవర్లలో వేడి ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణకోశ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను మాత్రమే వినియోగించాలని, మట్టి పాత్రలు, కాగితపు ప్లేట్లు ఉపయోగించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. మేడారం జాతరను 'ప్లాస్టిక్ ఫ్రీ జాతర'గా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం, అటవీ శాఖ, జిల్లా యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో చర్యలు తీసుకుంటే భవిష్యత్ తరాలకు హరిత మేడారం అందించవచ్చని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సభ్యులు రాముసేవక్, రవికాంత్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్లకు దూరంగా సంక్రాంతి వేడుకలు

### టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఎ.ఆనంద్ సూచన

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం సంప్రదాయమే అయినప్పటికీ, విద్యుత్ పరికరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీజీ ఎన్పీడీసీఎల్ ములుగు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ.ఆనంద్ సూచించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల సమీపంలో పతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణాపాయంతో పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సంక్రాంతి సెలవులు జనవరి 10 నుంచి 16 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వినియోగదారులు, ముఖ్యంగా చిన్నారులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఖాళీ ప్రదేశాలు, మైదానాల్లోనే గాలిపటాలు ఎగురవేయాలని, విద్యుత్ తీగల సమీపంలో పతంగులు ఎగురవేయకూడదన్నారు. విద్యుత్ వాహకత కలిగిన చైనా మాంజా వాడటం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటాయని, దానిని పూర్తిగా నిషేధించాలన్నారు. గాలిపటం విద్యుత్ తీగలకు చిక్కుకున్నప్పుడు కర్రలు, ఇనుప పైపులతో తొలగించే ప్రయత్నం చేయరాదని, అలా చేస్తే షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం ఉందన్నారు. ప్రహరీ గోడలు లేని మేడలు, డాబాలు, బాల్కనీలపై నుంచి పతంగులు ఎగురవేయడం ప్రమాదకరమని తెలిపారు. పిల్లలు పతంగులు ఎగురవేసే సమయంలో పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ వైర్లు తెగిపడినా లేదా పతంగులు, మాంజాలు వైర్లకు చిక్కుకున్నా వాటిని తాకకుండా వెంటనే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు లేదా సమీప విద్యుత్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని ఎస్ఈ ఎ. ఆనంద్ కోరారు. వినియోగదారుల శ్రేయస్సు కోసమే విద్యుత్ శాఖ నిరంతరం పనిచేస్తోందని, నిబంధనలు పాటిస్తూ సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పిల్లలను కిడ్నాప్ చేస్తున్న ముఠా అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఇట్టి కేసు దర్యాప్తులో భాగంగా కాజిపేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలుగా ఏర్పడి విచారించగా నేరాస్తలం లో లభించిన ఆధారాలతో పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు ఇద్దరు శనివారం కాజీపేట రైల్వే స్టేషన్ సమీపంలో పట్టుకొని విచారించగా 28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన కిడ్నాప్ తో పాటుగా గతంలో నలుగురు చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేసినట్టుగా ఒప్పుకున్నారు. పిల్లలను వీళ్ళు పిల్లలు లేని దంపతులకు అనాధాశ్రమాల నుంచి తీసుకొచ్చి ఇస్తున్నట్టుగా నమ్మబలికి డబ్బులకు అమ్ముకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్, కాజీపేట పోలీస్ అధికారులు, సిబ్బందిని కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, టాస్క్ ఫోర్స్, కాజీపేట ఏసీపీ లు మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నది ఒకటే జిందగీ క్షణికావేశానికి బలవుతున్న నిండు జీవితాలు

### రోజు రోజుకీ పెరుగుతున్న బలవన్మరణాలు

### కన్నవారికి కడుపుకోతని మిగుల్చుతున్న వైనం

### అభాగ్యులుగా చిన్నారులు

### ఒక్క క్షణం ఆలోచిస్తే జీవితంలో గెలిచినట్లే

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 10**

తల్లిదండ్రులు తి ట్టారనో, ప్రేమ విఫల మైనదనో, ప్రేమిం చిన మనిషి మో సం చేశాడనో, పరీక్షలు తప్పా రనో, గ్రామీణ ప్రాం తాల్లో కుటుంబ కల హాల నేపథ్యంలో క్షణికావేశంలో నిండు జీవితాలు బలైపోతున్నాయి. ఒక్క క్షణం ఆలోచన లేకుండా ఆవేశానికి లోనై తీసుకునే నిర్ణయాలతో బలవుతున్న జీవితాలు కన్న వారికి కడుపుకోతను మిగుల్చుతున్నాయి. భర్త తిట్టాడని భార్య, ప్రేమించిన యువకుడు మోసం చేశాడని ప్రేమికురాలు, కొడుకు మందలించాడని వృద్ధాప్యంలో వున్న ఒక తండ్రి ఇలా ఎందరో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ మరణాలు లెక్కలకు కొన్ని వస్తే లెక్కకు మించి ఎన్నో ఉన్నాయి. అయిదు ఆరు సంవత్సరాల వయసులో పిల్లలు ఉన్నప్పుడు తమ కన్న తల్లి చనిపోతే ఆ చిన్నారుల ఆలనా పాలనా చూసేది ఎవరు. ఈ బలవన్మరణాలు ఎందరో చిన్నారుల పసి హృదయాలను గాయపరుస్తున్నాయి. ఏమి జరిగిందో తెలవదు, చుట్టు పక్కల ఉన్నవారు ఎందుకు ఏడుస్తున్నారో తెలువదు, నిన్నటిదాకా తనను అల్లారుముద్దుగా ఎత్తుకున్న తన తల్లి చేతులు ఎందుకు అచేతనంగా పడిపోయి ఉన్నాయో తెలవదు, నాన్నా, నా చిట్టీ, నా బంగారం అని అల్లారుముద్దుగా గుండెలకు హత్తుకొని ముద్దులు కుమ్మరిస్తూ మాట్లాడిన గొంతు ఎందుకు మూగబోయినదో తెలువదు, ఆ పసిపిల్లల గుండెలలో రగులుతున్న ఆవేదనను అర్థం చేసుకునేది ఎవరు. ఒక్క నిమిషం ఆలోచించివుంటే వారిని కన్నందుకు వారి జీవితాన్ని, భవిష్యత్ ను అత్యంత వైభవంగా తీర్చిదిద్దే ప్రాణాలు నిలిచి ఉండేవి. ఈ బలవన్మరణాలు ఎక్కువగా ప్రేమ సమస్యలు, ఆర్థిక సమస్యలు కుటుంబ కలహాల వంటి సమస్యల తో జరుగుతున్నాయి. క్షణికమైన ఆవేశానికి లోనై తీసుకునే నిర్ణయాలు ఎన్నో అనర్థాలకు దారి తీస్తుంది. ఒక క్షణం ఆలోచించి ఉంటే మనల్ని నమ్ముకుని జీవించేవాళ్లు మన మీద ఆధారపడేవాళ్లు మన కన్నబిడ్డల భవిష్యత్తు ఏమిటో అన్న ఆశలు ఉండేది. ప్రేమికుడు మోసం చేశాడని ప్రేమికురాలు ఆత్మహత్య, తను చేసిన తప్పు తెలిసి వచ్చేవరకు తన జీవితంలో ముందుకు సాగలేమని, తన తల్లిదండ్రులకు ఈ విషయం చెప్పుకోలేనని ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు లేకపోలేదు. ఎన్నో ఆశలతో కని పెంచి ఉన్నత విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో తమ పిల్లలను ఒక మంచి గుర్తింపు తీసుకురావాలని ఆరాటపడే ఆ తల్లిదండ్రుల కలలు కల్లలు గా మిగిలిపోయి కడుపుకోతకు దారితీస్తుంది. ఆ బాధను తీర్చే వారెవరు. తను కన్న కొడుకు ఏమరపాటులో, పని ఒత్తిడిలో ఏదో ఒక మాట అన్నాడని వృద్ధాప్యంలో వున్న తండ్రి ఆత్మహత్యాప్రయత్నం, ప్రతి దానికీ ఆత్మహత్య సమాధానం కాదు. నూటికి 90 శాతం జనాభాలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమస్యతో బాధపడేవారే ధనికుడైన పేదవాడైన సమస్యలు లేని వారు ఉండరు. సమస్యను ఎదిరించి ధైర్యంగా ఎదుర్కోవాలి తప్ప ఈ ఆత్మహత్యే శరణ్యం కాదు. నేటి సమాజంలో ఎన్నో రకాల చట్టాలు, ఎన్నో న్యాయస్థానాలు ప్రజలకోసం ఉన్నాయి. ఉన్నది ఒకటే జీవితం, కన్నవారికి కడుపుకోతను మిగిల్చి, చిన్నారులను కన్నతల్లి ప్రేమకు నోచుకొని అభాగ్యులుగా మిగిల్చే బలవన్మరణాలు సమస్యలకు పరిష్కారం కావు. సమస్య ఎదురయ్యిందంటే జీవితంలో ఓడిపోలేదు. ఒక్క క్షణం ఆలోచిస్తే గెలుపు సొంతమవచ్చు.

## పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల,జనవరి10,ప్రభాతవార్త:**

పశువైద్య శిభిరాలను రైతులు సద్వినియోగం చేసకొని పశువులకు వచ్చే రోగాలను నిర్మూలించుకోవాలని శేరిపురం సర్పంచ్ గుగులోతు భారతికిషన్ సూచించారు. శనివారం మండలపరిధిలోని శేరిపురం గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ వరంగల్, పశువైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశు వైద్యశిభిరాలలో పశువుల గర్భకోశ సంబందమైన సమస్యలు తెలుసుకొని వాటిని సకాంలో చికిత్స చేయించి కట్టించవచ్చుని తెలిపారు. ఈ శిభిరంలో 25పశువులకు చూడీ పరీక్షలు, 11పశువులకు గర్భకోశ చికిత్సలు, 45దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ సురష్‌కుమార్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ అనిల్‌రావు, సిబ్బంది శేఖర్, చందులాల్, లక్ష్మణ్, నగేష్, రవి, ఉపసర్పంచ్ కారం రమేష్ రైతులు పాల్గొన్నారు.

## పట్టా కలిగిన రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి10,ప్రభాతవార్త:**

పట్టాపుస్తకం కలిగిన రైతులు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బి.సరిత రైతులకు సూచించారు. శనివారం రైతు వేధికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చున్నారు. పి.ఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పనిసరి అన్నారు. బీమా, సబ్సిడిలు, రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయన్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని మండలంలో తగినంత యూరియా సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతిరెడ్డి, క్లస్టర్ వ్యవసాయ అధికారి పూజిత, రైతులు పాల్గొన్నారు.

### మేఘనరాణి,భావనల పార్థివ దేహాలకు నివాళులు

**బయ్యారం,జనవరి10,ప్రభాతవార్త:**

ఇటీవల ఆమెరికాలో మరణించిన గార్లకు చెందిన యువతులు మేఘనరాణి, భావనల పార్థివదేహాలకు శనివారం గార్లలో అంత్యక్రియలు జరుగగా ఇల్లందు నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట గార్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజీవ్, నాయకులు పాషా, సతీష్, సందీప్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత..

**కాటారం, జనవరి 10, ప్రభాతవార్త**

మండలంలోని శంకరంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నాయకపోడు వాడలో నివాసం ఉంటున్న పెద్ది లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం పట్ల శంకరంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు విచారం వ్యక్తం చేశారు. శనివారం లక్ష్మయ్య నివాసానికి చేరుకున్న నాయకులు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శోకతప్త హీదయంతో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ధైర్యం చెప్పారు.

## -మానవత్వం చాటుకున్న నాయకులు

నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో శంకరంపల్లి మాజీ సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, రేగులగూడెం మాజీ సర్పంచ్ నవీన్ రావు తదితరులు కలిసి 50కిలోల బియ్యం, రూ.2వేల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. కష్టకాలంలో తమ వంతు సాయంగా ఈ సాయం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..లక్ష్మయ్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శలో సీనియర్ నాయకులు తెప్పల ప్రభాకర్ రెడ్డి, శంకరంపల్లి మాజీ ఉపసర్పంచ్ ముక్కెర తిరుపతి, మేడిపల్లి సర్పంచ్ గడవేని పవిత్ర-దేవేందర్ తదితరులు ఉన్నారు.

## యూనివర్శల్ ముందస్తు సంక్రాంతి సంబరాలు

**తల్లాడ, జనవరి 10, ప్రభాతవార్త**

స్థానిక యూనివర్శల్ ఇంగ్లీష్ మీడియం విద్యాలయం నందు శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ టికె ప్రసన్నన్ మాట్లాడుతూ భారత దేశ సాంప్రదాయ పండుగలలో సంక్రాంతి అత్యంత పవిత్రమైన, ఆనంద భరితమైన పండుగ అన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టికే. మేరీ సోఫియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో వీధిలైట్ల ఏర్పాటు



**దుగ్గొండి, జనవరి 10, ప్రభాతవా ం**

ప్రజలు చీకట్లో ఇబ్బందులు పడకుండా ఉండాలని వీధిలైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బస్టాండ్ లో వీధిలైట్లను ఏర్పాటు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు కాక్కెర్ల ప్రమోద్ కుమార్, కారోబార్ పోలోజు రాంబాబు,రవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్రస్వామికి లక్ష తులసి అర్చన

**మహదేవపూర్, జనవరి 10, ప్రభాతవా**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం లో గల శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ రామాలయంలో ధనుర్మాసంను పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి లక్ష తులసి అర్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుపై బురదజల్లితే ఊరుకోం..

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు.



**మహదేవపూర్, జనవరి 10, ప్రభాతవా**

మహదేవపూర్ కాంగ్రెస్ మండల నాయకులు మంత్రి శ్రీధర్ బాబుపై విమర్శలు చేయడం చాలా బాధాకరమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి విమర్శలు కొనసాగితే ఊరుకునేది లేదని, మండల కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరించారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు మొదలైనవారు మండిపడి వ్యక్తం చేశారు. మచ్చలేని నాయకుడైన మంత్రి శ్రీధర్ బాబుపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని కోరారు. పార్టీలో అంతర్గత విభేదాలు పెరగకుండా ఐక్యత పాటించాలని అందరూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ కోట రాజబాబు "మంత్రి గారు ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని, వారిపై ఈ విధ దుష్ప్రచారాలు పార్టీకి హాని చేస్తాయన్నారు. మేము దీన్ని సహించేది లేదు" అని చెప్పారు. మండల కాంగ్రెస్ నాయకులు ఈ విషయంపై మరింత చర్చలు జరిపి, అవసరమైతే పార్టీ హైకామాండ్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ప్రజలు కూడా ఈ వివాదానికి స్పందిస్తూ, పార్టీలో ఐక్యతే అభివృద్ధికి దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ ఘటన మండల రాజకీయాల్లో కొత్త చర్చనీయంషాకు దారితీసింది. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తోటి మిత్రుడికి ఆర్థికసాయం అందచేత



**బచ్చన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త :**

ఎస్.ఎస్.సి 1996-97 బ్యాచ్ తోటి మిత్రుడికి ఆర్థిక సహాయం చేశారు. కొన్నె గ్రామానికి చెందిన కొన్నె ప్రభుత్వ పాఠశాలలో 1996-97 పదవతరగతి బ్యాచ్ కు చెందిన గునిగంటి నరసింహులు భార్య మరణించినందున 1996-97 పదోవ తరగతి బ్యాచ్‌మిత్రులు కలిసి రూ.17వేల ఆర్థికసాయం అందించారు.

## ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలి



**దుగ్గొండి, జనవరి 10, ప్రభాతవార్త**

రైతులు ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవడం ద్వారా అధిక లాభాలను సాధించవచ్చుని స్థానిక సర్పంచ్ కొల్గూరి సుజాత, పశువైద్యాధికారి డాక్టర్ . బి.బాలాజీ అన్నారు. దుగ్గొండి మండలం లోని రేఖంపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, నిర్వహించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దూడలకు ప్రతినెలకు ఒకసారి నట్టల మందు 6 నెలల వయస్సు వచ్చే వరకు క్రమం తప్పకుండా తగించాలి త్రాగించాలి అని సూచించారు. ఈ శిబిరంనకు ఉప సర్పంచ్ పొన్నం వంశీ గోపాలమిత్ర సూపర్వైజర్ . యం డి జహంగీర్, వెటర్నరీ అసిస్టెంట్ పావని, గోపాలమిత్రులు శెట్టిపల్లి ప్రసాద్, బి లక్ష్మీనారాయణ, బి మధుకర్ , కే ప్రసాద్, అక్బర్, అన్వేష్ గ్రామ రైతు సోదరులు హాజరైనారు ఈ శిబిరంలో 132పశువులు రాగా 40ఎదకు రాని 29దూడలకు నట్టల నివారణ మందులు 15గర్భకోశ వ్యాధులు 15 చూడినిర్ధారణ మరియు 33 పశువులకు సాధారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## దుర్గమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**దుగ్గొండి, జనవరి 10, ప్రభాతవార్త**



మండలంలోని రాజ్య తండా దుర్గమ్మ గుడి నిర్మాణానికి సర్పంచ్ అజ్మీర రజిత తిరుపతి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ టెంపుల్ చైర్మన్ అజ్మీర దంజ నాయక్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, దుర్గమ్మ కాంట్రాక్ట్ మట్ట రాజు, రాజ్య తండా వార్డు సభ్యులు వీరేశం, పూలమ్మ, బద్రు, తిరుపతి, జ్యోతిక, నరేందర్, భూదాత పరుపాటి ఇంద్రారెడ్డి రాజ్య తండా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# రుద్ర జిన్నింగ్ మిల్లు అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

**-మిల్లర్లు, సీసీఐ అధికారుల కుమ్మక్కుతో దళారులకు లాభం**

**-ట్రేడ్ లైసెన్స్ లేదు..తరుగు పేరుతో దోపిడీ...!**

కాటారం, జనవరి 10, ప్రభాతవార్త




రుద్ర జిన్నింగ్ మిల్లుపూ సమగ్ర విచారణ జరిపి చర్యలు చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. మిల్లర్లు, సీసీఐ అధికారుల కుమ్మక్కుతో దళారులకు లాభం చేకూరుతుందని అన్నారు. మరో పక్క ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే విధంగా ట్రేడ్ లైసెన్సు లేకుండానే దళారుల దందా చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు తక్షణమే కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆత్కూరీ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రుద్రా జిన్నింగ్ మిల్లులో దళారులు మిల్లు యాజమాన్యులు సీసీఐ అధికారులు కుమ్మక్కై రైతులకు నష్టం చేసే విధంగా కమీషన్ల కోసం తరుగు పేరు మీద రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, దాదాపు 5 కిలోల నుంచి పది కిలోల తరుగు తీస్తూ, ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పంటకు అర్థం లేకుండా లాభం శూన్యం అన్నారు. అధికారులు మిల్లర్లు దళారుల జేబుల్లో మాత్రం ధనం అనే విధంగా అక్రమాలకు పాల్పడుతున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి వినతి అందజేసిన ఇప్పటివరకు ఇసుమంత కూడా విచారణ జరగలేదని, దీన్ని బట్టి చూస్తే రైతుల పట్ల జిల్లా స్థాయి నుండి కింది స్థాయి అధికారుల వరకు ఎంత నిరక్ష్యాన్ని కొనసాగిస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి రైతన్నకు కష్టం కలిగించకుండా రుద్ర జిన్నింగ్ మిల్లుపై, సీసీఐ అధికారులపై సమగ్ర విచారణ జరిపి దళారులతో సహా అందరిపైనా కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం మీద నమ్మకం కలిగించే విధంగా చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజినీకాంత్, నాయకులు రాజేందర్, నవీన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చీరలు పంపిణి చేసిన రాజనారాయణ

మొగుళ్లపల్లి, జనవరి10: ప్రభాత వార్త:

మండలంలోని గణేష్ పల్లి గ్రామానికి చెందిన రాజనారాయణ గత కొన్ని సంవత్సరాల నుండి హనుమకొండలో స్థిరపడ్డాడు అయినప్పటికీ పుట్టిన ఊరుకు సేవచేయాలనే మమకారంతో తమ గ్రామమైన గణేష్ పల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ప్రతి సంవత్సరము తమ సొంత ఖర్చులతో గ్రామ మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేస్తున్నారు.ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గణేష్ పల్లి సర్పంచ్ లింగంపల్లి పద్మ అద్వర్యంలో శనివారం చీరలు పంపిణి చేశారు.అలాగే వాటర్ ప్లాంట్ నిర్మాణనికి, పోచమ్మ గుడి మరమ్మతులకు సుమారుగా 5 లక్షల వరకు సహాయం చేశాడు.ఈ సందర్భంగా సర్పంచ్ లింగంపల్లి పద్మ రాజానారాయణను శాలువాతో సన్మానించారు



# కేంద్రం తీసుకొచ్చిన నాలుగు చట్టాలను ఉపసంహరించుకోవాలి

**-సిఐటియు వ్యవసాయ కార్మిక రైతు సంఘం నాయకులు**

**-కాటారం మండలం చేరుకున్న జీబు జాత**

కాటారం, జనవరి 10, ప్రభాతవార్త




కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను, విద్యుత్ చట్టం 2025, ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు యధావిధిగా ఉంచి, ఆ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక రైతు సంఘం కాటారం మండలం గంగారం జీపు జాత చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..8తేదీ నుండి ఈ నెల 11 వరకు జిల్లాలోని 10 మండలాలు 343 గ్రామాలు 302 కిలోమీటర్ల వరకు ఈ జాత తిరుగుతుందన్నారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం ఇటీవల కాలంలో పార్లమెంట్‌లో తెచ్చిన చట్టాలను రద్దు చేయాలని కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, సకల జనులను చైతన్యం చేయడం కోసం ఈ యాత్ర జరుగుతుందన్నారు. ఈ యాత్రను ఆదరించి జయప్రదం చేయాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మోడీ సర్కారు 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా చేసి కార్మిక వర్గానికి వ్యతిరేకంగా యజమానులకు అనుకూలంగా ఈ చట్టం తెచ్చి అమలుపరచటం అన్యాయం అన్నారు. దీని ఫలితంగా హైలాండ్ ఫైర్ సిస్టం, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ్మెంట్, కార్మికుల కనీస వేతనాలు పడిపోవడం, 12 గంటల పని విధానం అమలు చేయటం, లేబర్ అధికారులకు అధికారాలు లేకుండా చేయటం, యజమానులకు పూర్తిస్థాయి అధికారాలు ఇవ్వటం, కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలన్నారు. 2005లో వామపక్షాల ఆధ్వర్యంలో ఏర్పడ్డ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోడీ మార్చి బీబీ రాంజీ చట్టం తెచ్చారన్నారు. దీనితో వ్యవసాయ కూలీలకు నష్టం కలుగుతుందన్నారు. గతంలో 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇస్తే, రాష్ట్రాలు పది శాతం నిధులు చెల్లించేది, కానీ మారిన చట్టం ప్రకారం 60 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తే రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాలని చట్టంలో ఉందన్నారు. ఇప్పటికే జీఎస్టీ, శేషుల పేరుతో కేంద్ర ప్రభుత్వం నిధులను వసూలు చేసుకుని పనులన్నీ దగ్గర పెట్టుకొని రాష్ట్రాలకు ఇవ్వకుండా బలహీన పరుస్తుందన్నారు. 40 శాతం నిధులు ఉపాధి హామీకి పెట్టాలంటే రాష్ట్రాలు పెట్టలేని పరిస్థితి ఉందని, దీనితో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమై నీరు గారి పోతుందన్నారు. యధావిధిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. సంవత్సరంలో 200 రోజుల పని దినాలు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. నూతనంగా వచ్చిన గ్రామ సర్పంచ్‌లు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని గ్రామసభలలో తీర్మానం చేయాలని గ్రామ సర్పంచ్‌లను కోరుతున్నామన్నారు. కార్పొరేట్ అనుకూల జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలన్నారు. రాజ్యాంగరీత్యా విత్తన చట్టం రాష్ట్రాల పరిధిలోనిదని, కానీ 2025 నవంబర్‌లో కొత్త విత్తన చట్టాన్ని కేంద్రం ఆమోదించిందన్నారు. ఈ చట్టం పూర్తిగా కార్పొరేటర్ సంస్థల ప్రయోజనం కొరకే రూపొందించారన్నారు. మేధావులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు ఈ చట్టాన్ని తిరస్కరిస్తున్నారన్నారు. ఈ చట్టం ద్వారా కార్పొరేట్ శక్తులకు లాభాలే ఎక్కువగా వస్తాయన్నారు. రైతంగానికి కార్పొరేట్ దోపిడీ ఉంటుందని, ఈ చట్టం రద్దయ్యే వరకు పోరాటాలు కొనసాగించాలన్నారు. విద్యుత్తు సవరణ చట్టం విధితో ఉత్పత్తి కూడా రాజ్యాంగాల రీత్యా రాష్ట్ర జాబితాలోనిదని, కేంద్ర ప్రభుత్వం తన చేతిలోకి తీసుకొని వీటితో సవరణ చట్టం 2025 ను పార్లమెంట్‌లో ఆమోదించుకుం దన్నారు. ఈ చట్టం ప్రకారం ఇకనుండి విద్యుత్తు ఉత్పత్తి సరఫరా పంపిణీ బాధ్యతలు కేంద్రం చూస్తుందన్నారు. రెగ్యులేటరీ కమిషన్ కేంద్రం ప్రభుత్వంలోకి వెళ్లిందన్నారు. విద్యుత్ చార్జీల పెంపు కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందన్నారు. స్మార్ట్ మీటర్లు పెడతారు తారీకు ముందుగానే వసూలు చేస్తారని, తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్లు గృహాలకు ఉచితంగా ఇస్తుందన్నారు. ఇవి రద్దయి కరెంటు బిల్లు కట్టాల్సిన అవసరం ప్రజలకు ఏర్పడుతుందన్నారు. రైతన్న ఉచితంగా పంట పొలాలకు మోటర్ల ద్వారా కరెక్ట్‌గా వాడుకుంటున్నారని తెలిపారు. వాటికి మీటర్లు పెట్టి కరెంటు వసూలు చేస్తారన్నారు. చెరువులకు నదులకు మీటర్లు పెట్టి నీటి తీరుగా పన్ను వసూలు చేస్తారని తెలిపారు. ఇది రైతన్నకి తీవ్రమైన నష్టం ప్రజలకు నష్టం అని, దీన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యవసాయ కూలీ వ్యతిరేక విధానాల నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా ఈ జాతాలు నిర్వహిస్తామన్నారు. ఈ జాతలో ప్రజలంతా భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈనెల 11న జిల్లా కేంద్రంలో ఈ జాతర ముగింపు జరుగుతుందన్నారు. ఈనెల 19 తారీఖున జిల్లా కేంద్రంలో మూడు వర్గ సంఘాల ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ జీబు జాతకు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజనీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్మకూరు శ్రీకాంత్, సిఐటియు జిల్లా నాయకులు రాజేందర్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

# విద్యుత్ లైన్లకు దూరంగా..సురక్షితంగా సంక్రాంతి జరుపుకోండి

**-టీజీ ఎన్పీడీసీఎల్**

**ఎస్ఈ మల్చూర్**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడం ఒక సంప్రదాయమని, అయితే ఈ వేడుకల్లో విద్యుత్ పరికరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూపరింటెండింగ్ ఇంజనీర్ మల్చూర్ తెలిపారు. విద్యుత్ లైన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో పతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణాపాయంతో పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. సంక్రాంతి సెలవులు 10 నుంచి 16 వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో వినియోగదారులు, చిన్నారులు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు..

1)గాలిపటాలను కేవలం ఖాళీ ప్రదేశాల్లో, మైదానాల్లో మాత్రమే ఎగురవేయాలని, విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల వద్ద పతంగులు ఎగురవేయడం అత్యంత ప్రమాదకరమన్నారు.

2)పక్షులకు, మనుషులకు హాని చేసే, విద్యుత్ వాహకత కలిగిన చైనా మాంజాను అస్సలు వాడకండన్నారు. ఇది తెగకపోవడమే కాకుండా లైన్లు బ్రేక్ డౌన్ అవ్వడానికి కారణమవుతుందన్నారు.



3) గాలిపటం విద్యుత్ తీగలకు చిక్కుకుంటే, దానిని కర్రలతో లేదా ఇనుప పైపులతో తొలగించే ప్రయత్నం అస్సలు చేయవద్దన్నారు. దానిని లాగడం వల్ల తీగలు ఒకదానికొకటి తగిలి షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉందన్నారు.

4) ప్రహరీ గోడలు లేని మేడలపై లేదా బాల్కనీల నుండి పతంగులు ఎగురవేయడం వల్ల కింద పడే ప్రమాదం ఉందన్నారు. కావున మేడలపై ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడదని అన్నారు. డాబాలకు సమాంతరంగా విద్యుత్ లైన్‌లు ఉండే అవకాశం ఉంటుందని, కనుక డాబాల పైకి వెళ్లి ఎట్టి పరిస్థితుల్లో ఎగరవేయకుడదని ప్రమాదకరం అన్నారు.

5)పిల్లలు పతంగులు ఎగురవేసేటప్పుడు పెద్ద లు పర్యవేక్షి ంచాలన్నారు. తెగిపడిన విద్యుత్ వైర్లను తాకకుండా పిల్లల ను నియంత్రించాలి.

6) ఒకవేళ విద్యుత్ వైర్లపై పతంగులు/ మాంజాలు చిక్కుకున్నా లేదా విద్యుత్ వైర్లు తెగి కింద పడినా, వాటిని తాకకుండా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912ను సంప్రదించాలని లేదా మీ సమీప విద్యుత్ కార్యాలయానికి సమాచారం అందించండని తెలిపారు. వినియోగదారుల శ్రేయస్సు కోసమే విద్యుత్ శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. విద్యుత్ నిబంధనలు పాటించి పండుగను ఆనందంగా జరుపుకోండని ఈ సందర్భంగా వివరించారు.

# జాతర విజయవంతానికి అందరూ సహకరించాలి

## -ఏసిపి రవీందర్ రెడ్డి

చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త

శ్రీ లక్ష్మిచెన్నకేశవస్వామి జాతర విజయవంతానికి ప్రజాప్రతినిధులు నాయకులు యువకులంతా సహకరించాలని నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని లింగగిరి లో శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి జాతర మూడు రోజులపాటు జరగనుంది కాగా పోలీస్ అధికారులు శనివారం గ్రామాన్ని సందర్శించారు. గుట్ట ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.



సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ఈ జాతరకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే జాతరను సంతోషంగా జరుపుకోవాలని శాంతి భద్రతలకు విఘాతం లేకుండా జాతరను నిర్వహించుకోవాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామపంచాయతీ నిరంతరం ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు మెడబోయిన కుమారస్వామి, సప్పిడి నరేష్, మాదారపు భాస్కర్, పరకాల రాజన్న, మల్లం సాగర్, మాదారం శ్రీనివాస్, చిందంకుమార్, బిక్షపతి, దాసరి రాము, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా



నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి పరికి కోర్నెల్ తన గ్రామ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తనపై నమ్మకంతో గ్రామాభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శిగా సహాయ సహకారాలు అందించి నన్ను బలపరిచిన ప్రజలకు నేను సరియైన న్యాయం చేయలేకపోతున్నానని భావిస్తూ నా పదవికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు. తన పాలకవర్గం తనకు సహాయ సహకారాలు అందించకపోవడంతో ఈ రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. సుమారు రెండున్నర సంవత్సరాలు తనకు సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# టోకెన్లు ఇచ్చారు.. బస్తాలు లేవన్నారు



చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త

-టోకెన్లు తీసుకున్న రైతులకు తీర బస్తాలు లేవని చెప్పడంతో రైతులు ఆందోళన చెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో శనివారం నెలకొంది. పంటల సాగుకు కావాల్సిన మేరకు ప్రభుత్వం ఆయా గ్రామాల వారిగా యూరియా బస్తాలను పంపిణి చేస్తుంది. ముందుగానే వ్యవసాయ అధికారులు రైతులకు టోకెన్లు పంపిణి చేస్తున్నారు. ఇందులో భాగంగానే మండలంలోని లింగాపురం గ్రామంలో రైతులకు యూరియా బస్తాల కోసం టోకెన్లు జారీ చేశారు. వారంతా సమీపంలోని గురిజాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్దకు చేరుకున్నారు. టోకెన్ల వారిగా బస్తాలు ఇచ్చసాగారు. అందులో 22మంది రైతుల వద్ద టోకెన్లు ఉన్న బస్తాలు లేవని చెప్పడంతో ఆశ్చర్యపోయారు. అధికారులు బస్తాల మేరకే టోకెన్లను అందిస్తుంటారు. అలాంటిది టోకెన్లు ఉన్నప్పటికి బస్తాలు లేకపోవడం ఏంటా అని వారు ప్రశ్నించారు. ఇదే విషయం రైతులు సంబంధిత వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారన్నారు. అనంతరం వ్యవసాయ అధికారుల ఆదేశాలతో సొసైటి సిబ్బంది నేరుగా యూరియా బస్తాలు ఇచ్చారన్నారు. ఇలా రైతులను గందరగోళానికి గురిచేయడం సరికాదని వారు పేర్కొన్నారు.

**-ఏఈవో వివరణ...**

కాగా ఇదే విషయంపై సంబంధిత ఏఈవో శశికుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ తాము ప్రభుత్వ నిబంధనల మేరకే రైతులకు టోకెన్లు అందించామన్నారు. సొసైటిలో జరిగిన తప్పిదాలు తమ దృష్టికి రాలేదన్నారు. ఏదేమైనా రైతులందరికి యూరియా బస్తాలు అందిస్తున్నామన్నారు.

## మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి

నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లబెల్లి మండల స్థాయి లో యువ జ్యోతి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడలను మండల ప్రజలు విజయవంతం చేయాలని ఆ క్లబ్ గౌరవాధ్యక్షుడు దామ సాంబయ్య కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఈనెల 12 13 తేదీలలో నిర్వహించే కబడ్డీ, వ్యాసరచన, ముగ్గుల, పోటీల లో పాల్గొనేందుకు ఆసక్తి గల వ్యక్తులు తమ పేరును 12వ తేదీ ఉదయం 10 గంటల లోపు నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ క్రీడలు మండల కేంద్రంలోని ( ఎస్సీ హాస్టల్ )సాంఘిక సంక్షేమ వసతి గృహ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రీడల్లో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైల్వే ట్రాక్‌ల వద్ద పతంగులు ఎగరవేయొద్దు

నెక్కొండ, జనవరి 10, ప్రభాతవార్త



వరంగల్ నుంచి నెక్కొండ వరకు ఉన్న రైల్వే ట్రాక్‌ల పక్కన గల కాలనీల్లో ఆర్పీఎఫ్ ఎస్సై జి. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐలు మరియు వారి సిబ్బంది విస్తృత స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే ట్రాక్‌ల సమీపంలో పతంగులు ఎగరవేస్తున్న చిన్నారులను గుర్తించి వారికి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో రైళ్లు గంటకు సుమారు 150 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నందున, ట్రాక్‌ల సమీపంలోకి వెళ్లడం వల్ల ప్రాణాంతక ప్రమాదాలు సంభవించే అవకాశముందని అధికారులు వివరించారు. రైల్వే ట్రాక్‌లపైకి లేదా పక్కకు రావడం చట్టపరమైన నేరమని, నిబంధనలు మరియు శిక్షలను పిల్లలకు, వారి తల్లిదండ్రులకు స్పష్టంగా తెలియజేశారు. అలాగే, రైల్వే ట్రాక్‌ల పక్కన ఉన్న రోడ్ల వెంట షాపుల వద్ద హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్యానర్లపై రైల్వే ట్రాక్‌ల దగ్గర పతంగులు ఎగరవేయొద్దు అనే హెచ్చరికలు స్పష్టంగా ఉండాలని తెలిపారు.

## కట్టయ్య పల్లెలో పారిశుద్ధ నివారణ పనులు

చెన్నారావుపేట, 10, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్ చెడ గ్రామంలోని కట్టయ్య పల్లి లో శనివారం పారిశుద్ధ్య నివారణ పనులు చేపట్టారు. సీసీ రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలను పేరుకు పోయిన చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బంది చేత తొలగించి నీరు నిల్వ ఉండకుండా చేశారు సందర్భంగా భూక్య సురేష్ మాట్లాడుతూ పంచాయతీ సిబ్బంది ప్రతి 3 రోజులకు ఒక సారి జిపి ట్రాక్టర్ ని తీసుకొచ్చి చెత్తను సేకరిస్తారని సిబ్బందికి సహకరించాలని అన్నారు. త్వరలోనే కట్టాయ పల్లి లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అభి వృద్ధి పనులను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత శ్రీను సీనియర్ నాయకుడు గంట వీరన్న, వార్డు సభ్యులు కోరె మల్లయ్య, కోరె ప్రమీల, సిబ్బంది మేడి ఎల్లగౌడ్, బోనగిరి కొమ్మాలు, గుగులోత్ బాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజాబాట.

....భూపాలపల్లి రూరల్, జనవరి 10, ప్రభాతవార్త:

మండలంలోని గుడాడ్ పల్లి గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో ఎస్.ఎస్ నెంబర్ 17/15 కేవిఏ డిటీఆర్ క్రింద లైన్ కు తగిలే చెట్టుకొమ్మ లు కొట్టివేయడం జరిగింది మరియు లూస్ లైన్ ఉంటే సరిచేయటం జరిగింది. ఎల్టి లైన్ లో మిడిల్ పోల్స్ కొరకు ఎస్టిమేషన్ పంపించి మిడిల్ పోల్స్ వేస్తాము ఎన్ని చెప్పారు, విద్యుత్ షాక్ కు గురికాకుండా ఉండడానికి కనీస జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు వ్యవసాయ బావుల వద్ద ఉన్న ట్రాన్స్ఫ ర్మర్స్ ఫ్యూస్ బూర్న్ అయినపుడు ప్యూజ్లను వెంటనే వేయవద్దని వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలియపర్చాలి. తెగివున్న లైన్ను తాకకూడదు వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. రైతులు జాయింట్ ఉన్న సర్వీస్ వైర్స్ ను వెంటనే మార్చాలని అన్నారు. విద్యుత్ వినియోగదారుల్లు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాన్నారు. సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడాడ్ పల్లి గ్రామ సర్పంచ్ దారూరి శారదా సంతోష్ గారు, విద్యుత్ శాఖ భూపాలపల్లి రూరల్ సబ్ ఇంజనీర్ గుగులోత్ నాగేష్ ,సిబ్బంది శ్రీకాంత్ లైన్ ఇన్స్పెక్టర్, లైన్మెన్లు మల్లేశం, ఎండి బాబా సాదిక్ హైదర్, గణేష్ , రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజా బాట సమస్యల పరిష్కారమే ధ్యేయం

రేగొండ జనవరి 10 ప్రభాతవార్త :

విద్యుత్ సమస్యల పరిష్కారమే ప్రజా బాట ధ్యేయమని విద్యుత్ శాఖ ఎస్.ఈ మల్హార్ నాయక్ తెలిపారు. వ తిరుమలగిరి గ్రామంలో ప్రజా బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు నేరుగా గ్రామస్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీడీసీఎల్ ఎస్.ఈ మల్హార్ నాయక్ హాజరయ్యారు. విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు వాడటం వలన మోటర్లు, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవని తెలిపారు. అందరూ తప్పనిసరిగా కెపాసిటర్లు వాడాలని తద్వారా నాణ్యమైన విద్యుత్ పొందగలుగుతారని అన్నారు. స్టార్టర్ బాక్సుల దగ్గర ఎర్త్ వైర్లు కంపల్సరిగా వాడాలని తెలిపారు. ఫేజుల సమస్యలు ఏవైనా ఉంటే లైన్మెన్, ఎలక్ట్రిషన్ లతో ఫేజులు వేయించాలని అన్నారు. మంచి విద్యుత్ కొరకు నాణ్యమైన కేబుల్స్ ని కొనగలరని, నాసిరకం వైర్లు వాడవద్దని చెప్పారు. గృహములల్లో కూడా నాణ్యమైన వైర్లు వాడుతూ ఎంసిబిలు అమర్చుకోవాలని ఎర్త్ వాడటం వలన ప్రమాదాల బారిన పడకుండా ఉండొచ్చని తెలిపారు. గ్రామంలో ఇండ్ల మీద నుంచి కరెంటు వైర్లు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్, మాజీ సర్పంచ్ కట్ల రాణి మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు బక్కతట్ల సురేష్, డీ.సాంబయ్యా, సిరంగి సతీష్, విద్యుత్ ఏయి రాజు, ఏఎల్ఎం విజయ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు బండారి భాస్కర్ సతీమణి నీలా. ఇటీవల గుండె శాస్త్ర చికిత్స చేయించుకోగా ఆమెను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులతో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి. స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్. స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడుపాలి

నెక్కొండ, జనవరి 10, ప్రభాతవార్త



రోడ్డు భద్రత నియమ నిబంధనలకు అనుగుణంగా వాహన దారులు వాహనాలు పాటించాల ని ఏసీపీ పీ.రవీందర్‌రెడ్డి అన్నారు. రోడ్ సేఫ్టీ భద్రత మాసోత్సవాల్లో భాగంగా నెక్కొండ సీఐ పి.శ్రీనివాస్, మోటార్ వెహికల్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్, నెక్కొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహేశ్వర గార్డెన్స్ లో పాల్గొన్నారు. ఇందులో నెక్కొండ మండలానికి సంబంధించిన ఆటో డ్రైవర్లు, జీప్ డ్రైవర్లు, స్కూల్ బస్సుల డ్రైవర్లు, పాల్గొనడం జరిగినది, ఇందులో నర్సంపేట ఏసిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎవరు కూడా మద్యం తాగి వాహనాలు నడపకూడదు, రేష్ డ్రైవింగ్ చేయకూడదు, ఓవర్ స్పీడింగ్ చేయకూడదు, ప్రతి ఒక్కరు కూడా లైసెన్స్, బండి ఇన్సూరెన్స్ ఉండవలెను, అదేవిధంగా ఎక్కువ మంది ప్యాసింజర్ ఎక్కించుకొని నడపకూడదు, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయకూడదు, ప్రతి ఒక్కరు రోడ్ సేఫ్టీని పాటించాలన్నారు.

# మేడారం సీఎం పర్యటనకు సన్నాహాలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**

ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. సీఎం కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తున్నారు. మేడారంలోని ఆదివాసీ మ్యూజియం, ఆర్టీసీ పార్కింగ్ స్థలాలు, టెంట్ సిటీ పనులను జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రాలు పరిశీలించారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సీఎం పర్యటన సందర్భంగా శాంతి భద్రతలు, బందోబస్తు, ప్రోటోకాల్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటనకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం వేగవంతం చేసింది. సీఎం కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షిస్తున్నారు.మేడారంలోని ఆదివాసీ మ్యూజియం, ఆర్టీసీ పార్కింగ్ స్థలాలు, టెంట్ సిటీ పనులను జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ



రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రాలు పరిశీలించారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సీఎం పర్యటన సందర్భంగా శాంతి భద్రతలు, బందోబస్తు, ప్రోటోకాల్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది.

# మంత్రి సీతక్క అండతో కార్యకర్తలను ఆదుకుంటాం

### గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం.
### కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి విరాళం.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సీతక్క అండతో ఆపన్న సమయంలో వారికి అండగా ఉంటామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శనివారం అకినేపల్లి మల్లారం గ్రామంలో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన నాగుల ఆదెమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబం ఆర్థికంగా అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న నాసిరెడ్డి సాంబశివరెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు దూలిపాల బాలకృష్ణతో కలిసి నాగుల ఆదెమ్మ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆదమ్మ దశదిన కార్యక్రమం ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు రూ. ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.మంత్రి సీతక్క సహకారంతో బాధితురాలి కుమారుడు నాగుల రాంబాబుకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణాన్ని సాంబశివరెడ్డి పరిశీలించారు.వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సాంబశివరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగుల రాంబాబు, నాగేశ్వరరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి,ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న,కటుకూరు శేషయ్య, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, తొండపు సంజీవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మోహినుద్దీన్, చెట్టుపల్లి రాజు, రవి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదాల ఖిల్లా.. ములుగు జిల్లా

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

పట్టణాల కలుషిత జీవనానికి దూరంగా, పచ్చని అడవి అందాల మధ్య కుటుంబ సమేతంగా ఆహ్లాదకరమైన పర్యటనకు ములుగు జిల్లా ఆహ్వానం పలుకుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం పరిధిలోని జలగలంచ వాగు వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అడవి అందాల వ్యూ పాయింట్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని బొగత జలపాతం ఇప్పటికే దేశవ్యాప్తంగా పర్యాటకులను ఆకర్షిస్తోందన్నారు. గతేడాది పస్రా తాడ్వాయి మధ్య జలగలంచ వద్ద బ్లాక్‌బెర్రీ ఐల్యాండ్, ఇటీవల తాడ్వాయి హట్స్ వద్ద సఫారీ ప్రారంభించినట్లు తెలిపారు. తాజాగా ఏర్పాటు చేసిన ఈ వ్యూ పాయింట్‌తో ములుగు అడవి అందాలు ఊటీ, కొడైకెనాల్‌కు దీటుగా మారనున్నాయని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటకులు కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ప్రశాంతంగా గడిపేందుకు ములుగు జిల్లా సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాష్ట్ర ప్రజలకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటేనే పతంగుల పండుగ అని, చిన్నా-పెద్దా కలిసి ఆనందంగా వేడుకలు జరుపుకుంటారని చెప్పారు. పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అయితే పండుగ వేళ చైనీస్ మాంజా దారాల వాడకం ప్రమాదకరమని మంత్రి హెచ్చరించారు. ఈ దారాల వల్ల మనుషులతో పాటు పక్షులు కూడా ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలంతా స్వచ్ఛందంగా చైనీస్ మాంజాను నిషేధించి, సురక్షితమైన పతంగి దారాలనే వినియోగించాలని కోరారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను నివారించి, పండుగను సురక్షితంగా ఆనందంగా జరుపుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్, డీఎఫ్‌వో రాహుల్ కిషన్ జాదవ్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.







# ములుగు వార్త

## మహిళా సంఘాల స్టాల్స్ ప్రారంభం

### స్టాల్స్ ప్రారంభించిన మంత్రి సీతక్క.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.** మేడారం జాతర సందర్భంగా మహిళలకు ఉపాధి కల్పించేందుకు ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల స్టాల్స్‌ను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభి వృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు. ఇంచర్ల క్రాస్, జంగాలపల్లి క్రాస్, ఎర్రిగట్టమ్మ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టీ స్టాల్స్, బొంగు చికెన్, నాటు కోళ్ల అమ్మకం, కూరగాయలు, పండ్ల విక్రయ స్టాల్స్‌ను మంత్రి పరిశీలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతర భక్తులకు మంత్రి స్వయంగా టీ విక్రయించారు. జాతరతో పాటు ప్రధాన మార్గాల్లో మహిళా సంఘాల స్టాల్స్‌కు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు.

## మేడారంలో పకడ్బందిగా వైద్య ఏర్పాట్లు

### మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధి కారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జాతర వైద్య ఏర్పాట్లను సమీక్షించారు.జాతర ప్రాంగణంలో 50 పడకలతో ప్రధాన హాస్పిటల్‌తో పాటు జంపన్నవాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద రెండు మినీ హాస్పిటళ్లు ఏర్పాటు చేశారు. మేడారం పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు, జాతరకు వచ్చే ఎనిమిది ప్రధాన రూట్లలో 42 ఎన్‌రూట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి తెలిపారు.వైద్య సేవల కోసం మొత్తం 3,199 మంది సిబ్బందిని మోహరించగా, ఇందులో 544 మంది వైద్యులు, 2,150 మంది పారామెడికల్ సిబ్బంది 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించేందుకు 35 అంబులెన్సులను సిద్ధం చేశారు.భక్తుల రద్దీ దృష్ట్యా చిన్నపిల్లల మందుల నుంచి పాముకాటు విరుగుడు వరకు అవసరమైన అన్ని మందులను ముందస్తుగా సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని మంత్రి సూచించారు.

## క్షతగాత్రుని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బడే నాగజ్యోతి

మంగపేట జనవరి10, ప్రభాతవార్త. ములుగు జిల్లా మంగపేట మండల బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి కుమారుడు క్షతగాత్రుడు అయ్యాడు అని తెలిసి వారి స్వగృహానికి వెళ్ళి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న బడే నాగజ్యోతి వారికి పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, చల్లగురుగుల తిరుపతి, ఇంతిహస్ భుట్టో, రావుల రమణ, ముగల రమేష్ ,మన్నెం వెంకటేశ్వర్లు యూత్ నాయకులు మూగల రాము,సాధనాపెల్లి,రవి,బోడా మహేష్ అరవింద్, కొనుకటి ప్రశాంత్,కొమరం సిద్దు, బిసా సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు



# మంత్రి సీతక్క అండతో కార్యకర్తలను ఆదుకుంటాం

### గిరిజన కుటుంబానికి ఆర్థిక సహాయం.

### నాసిరెడ్డి సాంబశివరెడ్డి విరాళం.

**మంగపేట జనవరి10, ప్రభాతవార్త.** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి సీతక్క అండతో ఆపన్న సమయంలో వారికి అండగా ఉంటామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు శనివారం అకినేపల్లి మల్లారం గ్రామం లో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన నాగుల ఆదెమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబం ఆర్థికంగా అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న నాసిరెడ్డి సాంబశి వరెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు దూలిపాల బాలకృష్ణతో కలిసి నాగుల ఆదెమ్మ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం ఆదెమ్మ దశదిన కార్యక్రమం ఖర్చుల నిమిత్తం వారి కుటుంబ



సభ్యులకు రూ. ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు మంత్రి సీతక్క సహకారంతో బాధితురాలి కుమారుడు నాగుల రాంబాబుకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మానాన్ని సాంబశివరెడ్డి పరిశీలించారు వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సాంబశివరెడ్డి భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాగుల రాంబాబు నాగేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న కటుకూరు శేషయ్య బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ తొండపు సంజీవరెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మోహినుద్దీన్ చెట్టుపల్లి రాజు రవి స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఉపాధిని నిర్వీర్యం చేసే కుట్ర

### వీబీ జీ రామ్ జీ బిల్ తో గ్రామాలకు నష్టం

### ప్రతీ జీపీలో తీర్మాణం చేసి పార్లమెంట్ లో నిలదీస్తాం

### కొత్త స్కీం క్యాన్సల్ అయ్యే వరకూ పోరాడుతాం

### హన్మకొండ డీసీసీ ప్రెసిడెంట్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**జనవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సోనియాగాంధీ పర్యటన సందర్భంగా ఆకలి చావులు చూసి చలించిపోయి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చారని హన్మకొండ డీసీసీ ప్రెసిడెంట్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. హన్మకొండ డీసీసీ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా హన్మకొండ డీసీసీ ప్రెసిడెంట్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. దాదాపు 20 ఏళ్లుగా ఈ పథకం కొనసాగుతోందని, కాంగ్రెస్ పేదలకు మంచి జరిగే పథకాలను తీసుకురాగానే వాటిపై కేంద్రంలోని నరేంద్రమోడీ సర్కార్ విషం కక్కుతోందని, వాటిని నిర్వీర్యం చేసేందుకు ముందుకుసాగుతోందని ఆయన ఆరోపించారు. ఉపాధి హామీ పథకం అంటే కాంగ్రెస్ గుర్తుకు వస్తోందనే కుట్రలో భాగంగానే కేంద్రం ఖివికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గర్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్, 2025 తీసుకొచ్చిందని మండిపడ్డారు. గాంధీని చంపిన గాడ్సే సే పేరు పెట్టుకొని పథకాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. గాండ్సేను ముందు పెట్టుకొని దేశాన్ని నడుపుతారా అంటూ ప్రశ్నించారు. స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మగాంధీ పేరును పక్కకు పెట్టడంలో ఆంతర్యమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతీ గ్రామంలో ఉపాధి హామీ పథకంపై ఆధారపడి అనేక మంది జీవనం సాగిస్తున్నారని, ఇందులో మహిళల సంఖ్యే అని చెప్పారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలు వంద రోజుల పనిలో ఉపాధి పొందుతారని తెలిపారు. గతంలో ఉన్న చట్టంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో దాదాపు 226 పనులు చేసుకునేందుకు వీలుండేదని, కానీ ఇప్పుడు పైన డిసైడ్ చేసిన పనులే గ్రామాల్లో చేపట్టాల్సి వస్తుందని చెప్పారు. కొత్త చట్టంలో కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేలా నరేంద్రమోడీ సర్కార్ కుట్రలు చేసిందని ఆరోపించారు. కొత్త పథకం పేదలకు ముప్పుగా వాటిల్లిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులు వెచ్చించాలని చెబుతోందని, ఇప్పటికే ఆదాయంలో కేంద్రానికి 30శాతం చెల్లిస్తున్నామని, అదనపు చెల్లింపు రాష్ట్ర ప్రభుత్వానికి భారం కానుందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త నిబంధనలతో రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి 1500 కోట్లపైగా భారం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కనీసం సంప్రదించకుండా, పార్లమెంట్ లో మెజార్టీ ఉందని మోడీ సర్కార్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందని, గతంలో రైతుల కోసం తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేయించినట్లుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన పేర్కొన్నారు. 20వ తేదీ నుంచి కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. మంత్రులు, ఇన్ చార్జ్ లు ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి ఎంపీలందరూ పార్లమెంట్ లో సమర్పిస్తారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి 9 జిల్లాలో సమావేశాలు పెట్టనున్నారని, అందులో అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీని తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించే ప్లాన్ చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి ఇస్తున్న పథకాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ కొట్లాడుతుందని చెప్పారు. కర్ణాటకలో హైకోర్టుకు వెళ్లారని, మన వద్ద అసెంబ్లీలో తీర్మాణం చేశారని పేర్కొన్నారు. కొత్త విధానంతో ఇండస్ట్రీస్ కు, బడా కాంట్రాక్టర్లకు లేబర్ ను పంపేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వీరన్న కళ్యాణం

### ముఖ్యఅతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి

**భీమదేవరపల్లి: జనవరి 10 (ప్రభాత వార్త)** తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం వీరభద్ర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు. అనంతరం నూతనంగా త్రిశూల చౌరస్తా ను దేవాలయ చైర్మన్ బొజ్జ పూరి అశోక్ ముఖర్జీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రతి సంవత్సరం జనవరి మాసం మకర సంక్రాంతిని పురస్కరించుకొని జరిగే కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్స వాలు స్వామివారి కళ్యాణంతో ప్రారంభమై ఈనెల 18 తేదీ ఆదివారం అగ్నిగుండాలతో ముగుస్తాయి. ఇట్టి బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి కరీంనగర్, వరంగల్, సిద్దిపేట్, హైదరాబాద్ జిల్లాలే కాకుండా, మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమానికి స్వామివారి పట్టువస్త్రాలు దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత సమర్పించారు.వేద పండితుల వేద మంత్రాలతో కళ్యాణం రమనియంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు, కాంగ్రెస్ నాయకులు కొలుగురి రాజు ఆదరి రవీందర్, మాడుగుల సంపత్ కుమార్ , పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్ ,బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, ఆలయ అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, తాటికొండ వినయ్ శర్మ, ఆలయ ఉత్సవ కమిటీ డైరెక్టర్లు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఏటూర్‌నాగారం వార్త

## మోడల్ స్కూల్లో సంక్రాంతి సంబరాలలో విద్యార్థులు

గోవిందరావుపేట ప్రభాతవార్త



చల్వాయిలో మోడల్ స్కూల్ విద్యార్థులకు సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు ముగ్గుల పోటీలు, పతంగుల ఫెస్టివల్ ఘనంగా స్కూల్ అవతరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్కూలు ఆవరణంలో ముగ్గులు వేసి ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు అంతే కాకుండా అబ్బాయిలు స్వయంగా పతంగులు తయారుచేసి, పతంగు లను ఎగురవేసే పోటీలో ఆనందంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఉపాధ్యా యులందరూ ముగ్గులను పరిశీలించి అందులో అత్యుత్తమమైన ముగ్గులను బహుమతులుగా ప్రకటించారు పిల్లల తల్లిదండ్రులు కూడా పాఠశాలను సందర్శించి ముగ్గుల పోటీలో పిల్లల ప్రతిభను చాలా ఆనందంగా తిలకించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విధంగా ప్రతి పండుగకు సంబంధించిన వాటి గురించి పోటీలు నిర్వహించడం విద్యార్థుల మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని ప్రిన్సిపల్ గండు కుమార్ అన్నారు పాఠశాల విద్యార్థులు అందరి తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

## అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

ప్రభాతవార్త ఏటూరు నాగారం జనవరి 10:



మండలంలోని చింతల పాడు గొత్తి కోయగూడెంలో తెలంగా ణరాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ఆదేశాలతో ములుగు జిల్లా పాలనాధికారి ములుగు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీ దివాకర టీఎస్ ఐఏఎస్ సూచనలతో 20 కుటుంబాలకు అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6 కుర్తాలు, 44 పిన్నోస్ ,44 బ్లౌజ్ లు, 16 బ్లాంకెట్స్, 44 నెక్కర్స్, 6 పైజామాలు, 26 ట్రవుసెస్, 66 షర్ట్స్ తదితర రకాల దుస్తులను ఏటూరు నాగారం గ్రామపంచాయతీ 15 వార్డు నంబర్ నాఘవత్ కిరణ్ ఆధ్వర్యంలో శనివారం రెడ్ క్రాస్ ములుగు జిల్లా పాలక మండలి సభ్యులు ముస్కు గోవర్ధన్ రెడ్డి పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు కక్కెర్ల నరేష్. నవీన్. శైలని బాబ. భట్టు ప్రవీణ్ తో పాటు గొత్తి కోయ గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లలో ఎం చేసారో చెప్పాలి

**పరకాల జనవరి 10( ప్రభాత వార్త)**

రెండేళ్లలో పరకాల పట్టణానికి రెండేళ్లలో ఏం చేశారో చెప్పాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు ప్రశ్నించారు. శనివారం పరకాల బీజేపీ పట్టణ కార్యాలయంలో అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో మాజీ ఎమ్మెల్యే చిరు వ్యాపారుల కోసం కాంప్లెక్స్ నిర్మాణాన్ని ప్రారంభించి మధ్యలోనే వదిలేశారని, ప్రస్తుతం ఎమ్మెల్యే పదవిలో ఉన్న వారు రెండేళ్లు పూర్తయినా దానిపై కనీసం తట్టెడు మట్టికూడా వేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా నష్టపోకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరకాల బస్టాండ్ ఆవరణలో చిరు



వ్యాపారులకు జీవనోపాధి కల్పించేలా నిర్మాణంలో ఉన్న కాంప్లెక్స్‌ను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ పరిసరాల్లో ఇటీవల జరిగిన మహిళ మృతి ఘటన బాధాకరమని, ఇందుకు కారణమైన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**జనవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:శనివారం భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం లో కార్మిక హక్కుల సాధన కోసం నిర్వహించనున్న జిల్లా స్థాయి సదస్సు సంబంధించిన పోస్టర్ ను ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులకు వ్యతిరేకంగా 4 నూతన చట్టాలను తీసుకొచ్చి కార్మిక, ఉద్యోగులకు కనీస హక్కులు లేకుండా కాలరాసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఉద్యోగ, కార్మికులు ఎంత వ్యతిరేకించినా... కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేయడం కార్మిక సంక్షేమ వ్యతిరేక చర్య అని విమర్శించారు. పెట్టుబడిదారులు, సంపన్నుల కోసం పేదల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వం, రైతులను, కార్మికులను నూతన చట్టాల పేరుతో మోసం చేయాలని ప్రయత్నిస్తోందని వివరించారు. కేంద్రం నూతనంగా తెచ్చిన 4 కార్మిక కోడ్‌ల కారణంగా కార్మికులు కనీసం వేతనం, సెలవులు, నిరసన చేసే హక్కులను సైతం కోల్పోతున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెస్తే రైతులు ఉద్యమానికి తలవంచిన కేంద్రం వాటిని వెనక్కి తీసుకోవడం జరిగిందని, ఆ రైతుల



ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు. 4 నూతన కార్మిక చట్టాల రద్దు కోసం భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్మికుల కోసం సదస్సును నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉద్యోగుల, కార్మికల పొట్టకొడుతోందని విమర్శించారు. రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్డ్ బెనిఫిట్స్ సైతం చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాల కారణంగా ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకులు నాయిని రవి, ఎంజాల మల్లేశం, కార్మిక సంఘాల ప్రతినిధులు బొట్ల భిక్షపతి, నారాయణ గిరి, పాలడుగుల శివకుమార్, తేలు సారంగపాణి, తాళ్ల చేరాలు, సదానందం, రఘుపతి రెడ్డి, సాయి, వెంకటేశ్వర్లు, విజయ్, సిద్ధిఖ్, రాజు, ఇసంపెల్లి సంజీవ్, రవీందర్ రెడ్డి, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్



**ధర్మసాగర్ జనవరి 9 (ప్రభాతవార్త )**

:గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి గ్రామ రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడలలో రాణించాలనే ఉద్దేశమే సీఎం కప్ లక్షమని ఆ లక్ష ్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ ఎర్ర కిరణ్ అన్నారు. గురువారం సీఎం కప్ 2025 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ వేలేరు మండలంలో ర్యాలీగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో చేపట్టిన సీఎం కప్ 2025 ఎడిషన్ టార్చ్ ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ స్థాయి క్రీడాకారులు ఈనెల 17 నుండి 22 వరకు గ్రామస్థాయి 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు మండల స్థాయి ఫిబ్రవరి 3 నుండి 7 వరకు నియోజకవర్గస్థాయి ఫిబ్రవరి 10 నుండి 14 వరకు జిల్లా స్థాయి ఫిబ్రవరి 19 నుండి 26 వరకు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొని విజేతలైన వారు జాతీయస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కోమి ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న ఎంఇఓ చంద్రమోళి ఎస్ఐ ఎ సురేష్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు ఫిజికల్ డైరెక్టర్లు విద్యార్థులు జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి పాలకమండలి సభ్యులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని

**జనవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:భద్రకాళి అమ్మవారి రథ ఏర్పాటు అంశంపై భద్రకాళి దేవస్థాన పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారుల తో బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాయన రాజేందర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి దివ్యకళ, శిల్ప సంప్రదాయాలకు అనుగుణంగా అన్ని హంగులతో రథం రూపకల్పన చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. భక్తుల ఆధ్యాత్మిక భావాలను దృష్టిలో పెట్టుకుని రథం నిర్మాణం నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా దసరా నవరాత్రి ఉత్సవాలకు ముందే రథం సిద్ధంగా ఉండేలా కార్యాచరణ రూపొందించి, అవసరమైన చర్యలను వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో మాడ వీధుల ఏర్పాటు ప్రక్రియ కూడా వేగంగా సాగుతోందని అధికారులు ఎమ్మెల్యే గారికి వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మోలిక సదుపాయాలు, రాకపోకల సౌకర్యాలు మెరుగుపరిచే దిశగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. భద్రఖాలి ఆలయం రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన శక్తిపీఠం కావడంతో, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఆలయ యాజమాన్యం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ పేర్కొన్నారు. భక్తుల విశ్వాసానికి తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ పాలకమండలి చైర్మన్ మరియు సభ్యులు శివ సుబ్రమణ్యం, గాదె శ్రవణ్ రెడ్డి, గాండ్ల స్రవంతి, బింగి సతీష్, తోపునూరి వీరన్న, అనంతుల వేణు, ఆలయ అధికారులు ఈఓ సునీత, సూపరెండెంట్ క్రాంతి కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శేషు అయ్యగారు తదితరులు పాల్గొన్నారు.

# జీవో12 ను సవరించాలి

**పరకాల జనవరి 10( ప్రభాత వార్త )**

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పుతూ జారీ చేసిన జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలని , సిఎస్ సి హెల్త్ టెస్టులు ను రద్దు చేయాలని, 50 ఏళ్లు దాటిన కార్మికులకు నెలకు ఐదు వేల పెన్షన్ ఇవ్వాలని ఏఐటియుసి బిల్డింగ్, కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పరకాల లో జరిగిన బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం అవుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులకు బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్విత, పాక్షిక అంగవైకల్యం లాంటి స్కీములను జీవో నెంబర్ 12 ద్వారా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇస్తూ 346.36 కోట్ల క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం కార్మికులకు అన్యాయం చేయడమేననీ అన్నారు.. సిఎస్ సి హెల్త్ కేర్ టెస్టుల వల్ల కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు లేవని మళ్లీ వైద్యం కోసం వెళితే ఏ హాస్పిటల్ వాళ్ళు అయిన టెస్టులు చేసిన తర్వాతనే వైద్యం చేస్తున్నారని కావున వెంటనే సి ఎస్ సి సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది నిర్మాణ రంగా కార్మికుల రెక్కల కష్టంతో పోగుపడ్డ సంపదను కార్మికుల సంక్షేమానికి కాకుండా ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడం అన్యాయమని విమర్శించారు. అవసరం ఉన్నా లేకున్నా ప్రతి కార్మికుడు పేరు మీద 2వేల 309 ప్రీమియం చెల్లిస్తూ పోతే బోర్డు నిధులు రోజురోజుకు తరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గన్నారపు రమేష్ , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్, నాయకులు యంజాల రాజు, బాలాజీ వేణుగోపాల్, అలేటి ఉపేందర్ , చందనాల శ్రీనివాస్, మేకల సదానందం, దుప్పట సాంబయ్య, పోరెడ్డి రాజేందర్, ఎల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జన్ను తామస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత

**ధర్మసాగర్ ధర్మసాగర్ జనవరి 10( ప్రభాతవార్త)**

జన్ను థామస్ మెమోరియల్ 3వ వర్ధంతి సందర్భంగా వన్ డే టోర్నమెంట్ కోమటిపల్లి క్రికెట్ గ్రౌండ్ లో వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో 4 టీమ్ లు తలపడగా మొదటి బహుమతి ధర్మసాగర్ జట్టు కైవసం చేసుకుంది. ధర్మసాగర్ కెప్టెన్ పుట్ట ప్రశాంత్ మరియు జట్టు సభ్యులకు బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా పది వెయ్యిల రూపాయలు నగదు బహుమతి ట్రోఫీ అందచేశారు రన్నరప్ గా జన్ను మార్టిన్ టీమ్ నిలిచారు. ఈ కార్యక్రమంలో పుట్ట సుధాకర్, రాష్ట్ర ఎం ఆర్ పి ఎస్ నాయకులు గంగారపు శ్రీనివాస్ పుట్ట ప్రదీప్ కుమార్ పుట్ట ప్రశాంత్ బొడ్డు ప్రభుదేవ్ పుట్ట చైతన్య గబ్బేట అగస్టీన్ మోరపల్లి రఘుపతి రెడ్డి మనోజ్ బొడ్డు క్రాంతి రణదేవ్ గబ్బేట సందీప్ నక్క సిద్దు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

**ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసఫ్**

వరంగల్ సిటి జనవరి10 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల కు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరంగల్ సిపిఐ జిల్లా కార్యాలయం లో కలకుంట్ల రాజు అధ్యక్షతన తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేదని అన్నారు. కనీస వేతన చట్టాలను, హక్కులు అమలు కావటం లేదని అన్నారు.గత రాష్ట్ర ప్రభుత్వం లో ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగి బేసిక్ వేతనం ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికి,నిబంధనలను తుంగలో తొక్కారని అన్నారు.నేషనల్ హెల్త్ మిషన్స్ స్కీం లో 78 రకాల కాంట్రాక్టు కార్మికుల కు బేసిక్ వేతనం ఇవ్వాలని అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నమని విమర్శించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 లు ఇవ్వాలని, లేకుంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం,ఏ ఐ టి యు సి వరంగల్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు ,ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా.ఎం శంకర్ సంధ్య. కాల్యాణి. లావణ్య.సతీష్.చారి.శోభ. సులోచన. వహిద్.రజిత. ఆనంద్, కవిత,జోష్న,రేణుక, రజిత,పద్మ,అహల్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# అనాధ వృద్ధులకు నిత్యవసర సరుకులు,బట్టలు పంపిణీ

**ముఖ్య అతిధులుగా 16 మంది కెనడా దేశస్థులు**

గీసుగొండ ప్రభాతవార్త.



ఈరోజు గీసుగొండ మండలంలోని గంగాదేవి పల్లె గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో 550 మంది వృద్ధులు ఉండగా గంగదేవి పల్లెలో 50 మంది ఉన్నారు. వీరికి నిత్యావసర సరుకుల పంపిణీబట్టలు ,దుప్పట్లు, కార్పెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెనడా నుంచి స్కూల్ బృందము 16 మంది పాల్గొన్నారు . ఈ సంస్థ ఆధ్వర్యంలోసంవత్సరానికి ఒకసారి నిత్యవసర సరుకులు అందించడం జరుగుతుందని కార్యక్రమంలో వివరించడం జరిగింది. దాతల సహాయ సహకారాల తోటే ఈ కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని బాలవికాస మహిళ పొదుపు సమితి ఏరియా" ఆఫీసర్ లత" తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన దాతలు ,గ్రామ పెద్దలు ,ముఖ్య అతిథులు బాలవికాస సంస్థకు అందిస్తున్న సేవలను కొనియాడారు .అదేవిధంగా గంగాదేవి పల్లెకు కెనడా దేశస్తులు రావడానికి కృషిచేసిన గ్రామ వాస్తవ్యులు శోభక్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎందుకంటే కెనడా నుంచి ఉపాధ్యాయులు, విద్యార్థులు మన జిల్లాకు వచ్చి 125 బోరు బావులను వేయించి దాదాపు 25 వేల మందికి త్రాగునీటి సౌకర్యాన్ని విద్యార్థులు వారి సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ గొప్పతనము మన శోభక్క గారిదే అని చెప్పవచ్చు.మన భారతీయ వనిత అయిన శోభ కెనడాలో ఉద్యోగరీత్యా స్థిరపడిపోయినప్పటికీ మన ప్రాంత ప్రజల స్థితిగతులను మెరుగుపరచడానికి వారితో మాట్లాడి మన దేశానికి తీసుకురావడం జరిగింది. ప్రత్యేకంగా మన గంగాదేవి పల్లెకు తీసుకువచ్చి వృద్ధుల యొక్క సంక్షేమానికి వారు పాటుపడే విధంగా మోటివేట్ చేశారు.అదేవిధంగా గంగాదేవి పల్లె గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ జిల్లా పరిధిలో 12 బాలవికాస కేంద్రాలు ఉన్నప్పటికీ మన గ్రామానికి కెనడా దేశస్తులను తీసుకు వచ్చి వృద్ధులకు వసతులను కల్పించినందుకు చాలా ఆనందంగా ఉంది. అని వారి యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని కొనియాడారు. అదేవిధంగా వరంగల్ జిల్లా జన వికాస ప్రోగ్రాం ఆఫీసర్ లత గారు చక్కటి కోఆర్డినేషన్ చేసి ప్రోగ్రాం సక్సెస్ చేశారని అన్నారు.అదేవిధంగా గ్రామ పెద్దలు "ఆనాటి సర్పంచి కూసం రాజమౌళి "వారు మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం కు వచ్చిన కెనడా దేశస్థులకు , వారిని తీసుకొచ్చిన వారికి ప్రోగ్రాం చక్కగా నిర్వహించిన వారికి అభినందనలు తెలుపుతూ మన గ్రామం అన్ని రంగాలలో ముందంజ వేయడం వల్లనే నేడు మన గ్రామానికి విదేశీయులు రావడం జరుగుతుంది. అందుకు మన గ్రామ ప్రజలు వారి యొక్క తపన, ఐక్యత, ఒకరి మీద ఒకరి కి ఉండేటటువంటి నమ్మకము, సంకల్పము ఇవన్నీ మన గ్రామ అభివృద్ధికి తోడ్పడి దేశములోనే ఒక ఉన్నత స్థానములో నిలిపాయి అని అన్నారు. వీరితోపాటు ఇదివరకు 99 దేశాల ప్రతినిధులు మన గ్రామానికి రావడం జరిగింది .వారు మన గ్రామాన్ని విజిట్ చేసి ఇక్కడ ఉన్నటువంటి అభివృద్ధిని వారి దేశాలలో పాటించడం జరిగింది. అదే కాకుండా గ్రామము నుండి సర్పంచిగా అభివృద్ధిని సాధించిన ప్రజా నాయకునిగా నన్ను పంపించి నాతో ఆయా దేశాలలో అభివృద్ధిని సాధించే విధానాల అమలు గురించి సెమినార్స్ ఇప్పించారు.ఈ కార్యక్రమంలో గంగదేవిపల్లి గ్రామ సర్పంచ్ కూసం స్వరూప అధ్యక్షత వహించి ఆమె ప్రసంగిస్తూ ఈరోజు నాకు చాలా ఆనందంగా ఉంది మన గ్రామానికి కెనడాదేశస్తులు రావడం . మునుముందు మన గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి ఇదివరకు ఉన్న పేరు కన్నా ఆ పేరును ఇనుమడింప చేస్తానని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ వృద్ధుల నిత్యావసర పంపిణీ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలు ఊకంటి గోపాల్ రెడ్డి నాశిన పెల్లి వారు మాట్లాడుతూ మునుముందు ఇంతకంటే ఎక్కువ సహాయ సహకారాలు అందిస్తామని ఈ అవకాశము మాకు అందినందుకు మేము చాలా సంతోషపడుతున్నామని తెలిపారు. వీరే కాక ఇంకా దాతలు ఉన్నారు.ఈ కార్యక్రమంలోవాటర్ కమిటీ అధ్యక్షులు నాగరాజు , జిల్లా ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి, గంగదేపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమ్య కుమారి , అలాగే గ్రామ వార్డు మెంబర్లు గ్రామైక్య సంఘం అధ్యక్షులు లావణ్య , బాలవికాస ప్రతినిధులు మహిళాభివృద్ధి పథకం సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ లత , సోపార్ బాలవికాస కెనడా డైరెక్టర్ శోభ, కోఆర్డినేటర్స్ రజిత రమ స్రవంతి దేవేంద్ర రోహిణి లక్ష్మి పాల్గొన్నారు.

# సరికిటి దేవేందర్‌కు అశ్రునివాళి

గీసుగొండ ప్రభాతవార్త.



వరంగల్ జిల్లా మాలమహానాడు సీనియర్ నాయకులు సరికిటి దేవేందర్ (అనారోగ్యం) నేడు మృతి చెందారు. గీసుకొండ మండలం మనుగొండ గ్రామంలోని ఆయన నివాసంలో ఉంచిన భౌతికఖాయానికి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అశ్రునివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా దేవేందర్ మాలల సంక్షేమం కోసం జిల్లావ్యాప్తంగా చేసిన నిరంతర కృషిని పిల్లి సుధాకర్ కొనియాడారు. సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన నిబద్ధత, ఉద్యమస్ఫూర్తి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన మరణం మాలమహానాడు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. పరామర్శించిన వారిలో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి తుప్పరి నరసింహస్వామి, మండల అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, నాయకులు గరిగె అనిల్, ఉసిల్ల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటి హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**కలర్ ఫుల్ ముగ్గులతో అలరించిన విద్యార్థులు**

వరంగల్ సిటి జనవరి10 ప్రభాతవార్త



ఖిలా వరంగల్ మండలం లక్ష్మి పురం (తిమ్మాపూర్ హావేలి)లో గల ట్రినిటీ హై స్కూల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.ట్రినిటీ ప్రిన్సిపాల్ తొగిటి లక్ష్మి నారాయణ,వైస్ ప్రిన్సిపాల్ మంజుల దేవి లు స్కూల్ స్టాఫ్ తో కలిసి ముగ్గులు (రంగోలి),కైట్ ఫెస్టివల్ పోటీలను ప్రారంభించారు.విద్యార్థులు పిండి రంగు లు,పువ్వులతో అద్భుతమైన కళా ప్రదర్శనలతో పోటిపడి కలర్ ముగ్గుల తో విద్యార్థులు అలరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ మాట్లాడారు.మన భారతీయ సంప్రదాయంలో ముగ్గ చాలా ప్రత్యేకమైన స్థానం కలిగి ఉందని,సాంస్కృతిక సాంప్రదాయ లను ప్రతిబింబించేలా ఉంటాయన్నారు.ముగ్గుల పోటీలు అనేవి పోటి ప్రదర్శన కాకుండా,విద్యార్థుల కు సంస్కృతి,సంప్రదాయాలు తెలుసుకోవడానికి ఈ యొక్క కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విబిజి రామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలి

**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

వరంగల్ సిటి జనవరి10 ప్రభాతవార్త

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలతో తీసుకు వచ్చిన వి బి జి రామ్ జి పథకాన్ని ఉపసంహరించుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.శనివారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్), అఖిలభారత కార్మిక సంఘాల వేదిక (ఏఐసిటియు), అఖిలభారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏ ఐ ఏడబ్ల్యూ ఎఫ్) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడారు.ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులకు సరైన ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.అలాంటి రైతాంగాన్ని కాపాడేది పోయి కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూరే విధంగా నూతన విత్తన చట్టాన్ని, కేంద్ర విద్యుత్ చట్టాన్ని తీసుకురావడం అన్యాయం అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయకుండానే వికసిత్ భారత్ జి రామ్ జి పథకంగా మార్చి గత చట్టానికి తూట్లు పొడిచిందని ఆందోళన వ్యక్తం చేశారు.ఏఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చి పెట్టుబడుదారులకు అనుకూలం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన కేంద్రం తీసుకువచ్చిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎఐకెఎఫ్ నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం

## - డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం పేరుమార్పుతో కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రకు పాల్పడుతుందని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి తీవ్రంగా విమర్శించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం



జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి మాట్లాడుతూ ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం పేరుమార్పుతో కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రకు పాల్పడుతుందని, కేవలం పథకం పేరు మార్చడమే కాకుండా గ్రామీణ కూలీలకు ఇచ్చే పనిదినాలను తగ్గించడం, వేతనాల చెల్లింపుల్లో తీవ్ర ఆలస్యం చేయడం, కేంద్రం వాటా నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతోపాటు రాష్ట్రాలపై అనవసరమైన నిబంధనలు విధిస్తుందన్నారు. పని అడిగిన ప్రతీ కూలికి పనికల్పించాల్సిన చట్టబద్దత బాధ్యతను విస్మరిస్తుందని, సోషల్ ఆడిట్, మస్టర్ రోల్ వంటి ప్రక్రియలను క్లిష్టం చేయడం వల్ల కూలీలు పనులు పొందలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులను కేంద్ర ప్రభుత్వం కావాలనే నిలిపివేసి, లక్షలాది మంది గ్రామీణ కూలీల జీవనాధారాన్ని దెబ్బతీస్తోందని ఆరోపించారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం గ్రామీణ పేదల హక్కు అని, దానిని బలహీనపరిచే ఏ ప్రయత్నాన్నైనా కాంగ్రెస్‌పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టంచేశారు. టీపీసీసీ పిలుపు మేరకు శనివారం నుండి ఫిబ్రవరి 26వ తేదీవరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా దీక్ష, శాంతియుత ధర్నా, గ్రామ సభ తీర్మానం తదితర కార్యక్రమాల ద్వారా ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఖండిస్తూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రమల్ల సుధాకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, వంగాల కళ్యాణి, సుంకరి శ్రీనివాస్ రెడ్డి, బడికె ఇందిర జాఫర్‌షరీఫ్, అభిగౌడ్, బక్క శ్రీను, వంగాల మల్లారెడ్డి, పిట్టలసతీష్, చింతకింది మల్లేష్, బోట్ల నర్సింగరావు, ఎండీ అజారుద్దీన్, శివ, మిద్దేపాక స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీదే గెలుపు

**బచ్చన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త :**



రాబోయే మున్సిపల్, స్థానికసంస్థల ఎన్నికల్లో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో జనగామ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే గెలుపు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అన్నారు. జనగామ నియోజకవర్గం వివిధ గ్రామాల సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు ఎంపీ సహకారంతో ఏడు లక్షల రూపాయల(7,00,000) విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామంలో మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ అందజేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎవరు అధైర్య పడొద్దని, తప్పకుండా సీనియర్ కాంగ్రెస్ నాయకులకు న్యాయం జరుగుతుందని, మన ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటానని, అన్నివిధాల అభివృద్ధికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో జనగామ నియోజకవర్గంలో అందరం కలిసి పార్టీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ మెంబర్ చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్లు సత్యనారాయణ రెడ్డి, రేఖ బాపురాజు, శ్రీకాంత్, సిద్దులగుట్ట టెంపుల్ డైరెక్టర్లు కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ బచ్చన్నపేట ఎస్సీ, ఎస్టీసెల్ అధ్యక్షులు నల్ల మహేందర్, కురాకుల రవి, గ్రామశాఖ జనరల్ సెక్రటరీ చిరంజీవి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొన్నే మహేందర్‌రెడ్డి, గుజ్జుల మధు, సింగారయ్య, గౌస్, కాముని శ్రీనివాస్, యూత్ నాయకులు బాల్నే నరేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రుద్ర సహిత శత చండీయాగం

**బచ్చన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామంలో ఆవరణలో కొన్నెగ్రామ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ మినలాపురు హనుమంతరావు శర్మ భార్య ఉషారాణి, కుమారుడు సాయికృష్ణ సిద్ధార్థ శర్మ, కొడలు సుమన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీరుద్ర సహిత శతచండీ యాగం శనివారం ఘనంగా నిర్వహించగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక క్షేమార్థం, విశ్వశాంతి కోసం ప్రముఖ వేదపండితులు మినలాపురం ఆధ్వర్యంలో ఈనెల 6న యాగం ప్రారంభం అయ్యింది. శనివారంతో ముగిసాయి. మినలాపరం హనుమంతురావు శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య శాస్త్రోక్తంగా నాలుగురోజుల పాటు 25మంది రుత్వికులు యాగ మహోత్సవం కందూరు వాస్తవ్యులు శైవాగమ స్థితప్రజ్ఞ బ్రహ్మశ్రీ మణికంత శివాచార్యగారి ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా ఆముదాలపల్లి వాస్తవ్యులు, శైవాగమ విశారద బ్రహ్మశ్రీ సోమరాజుపల్లి ఈశ్వర నాగకుమారశర్మ బ్రహ్మత్వంలో అత్యంత వైభవోపేతముగా నిర్వహించారు. యాగం నిర్వహించగా ఆఖరి రోజు పూర్ణాహుతి కార్యక్రమంతో ముగిసింది. భారీగా భక్తులు హాజరు కాగా, అన్నప్రసాద వితరణ కూడ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్, రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ జెట్పిటిసి వేముల స్వప్న సాగర్ గౌడ్, లింగంపల్లి సర్పంచ్ మద్దికుంట రామకృష్ణరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, సిద్దారెడ్డి పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఎలాంటి విద్యుత్ సమస్యలున్నా వెంటనే పరిష్కారం




**జనగామటౌన్, జనవరి 10 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్నా వెంటనే విద్యుత్‌శాఖ సిబ్బంది దృష్టికి తీసుకవస్తే వెంటనే పరిష్కరిస్తామని జనగామ డీఈ ఎం.లక్ష్మీనారాయణ రెడ్డి, జనగామ టౌన్-1 ఏఈ బి.సౌమ్య ప్రజలకు సూచించారు. శనివారం విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో జనగామ టౌన్-1 ఏఈ సౌమ్య సెక్షన్ సిబ్బందితో కలిసి నిర్వహించిన ప్రజాబాట కార్యక్రమంలో రెడ్డి స్ట్రీట్ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారివిద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఓవర్‌లోడ్ ట్రాన్స్‌ఫార్మర్లు, తుప్పుపట్టిన పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి, లో-వోల్టేజ్ సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ ఆర్.కరుణాకర్ రెడ్డి, ఏఎల్ఎం జె.సంపత్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసీల సింహగర్జన గోడపత్రిక ఆవిష్కరణ



**బచ్చన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త :**

ఓసిల సింహ గర్జన గోడపత్రికను ఓసినాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు ఏనుగు నర్సిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగెం వెంకటరెడ్డి, ట్రెసర్ వేమల్ల నర్సిరెడ్డి, వైశ్య సంఘం అధ్యక్షులు కొత్తపల్లి రాజయ్య, కార్యదర్శి పులిగిళ్ల కనకయ్య, నర్ర మహేందర్‌రెడ్డి, చీమ్ముల సుధాకర్‌రెడ్డి, నర్ర యాకంరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు వద్దేపల్లి ఉపేందర్‌రెడ్డి, వద్దేపల్లి రాంరెడ్డి, దొంతుల రాజు, నర్ర కర్ణాకర్‌రెడ్డి, పడిగేలా కర్ణాకర్‌రెడ్డి, చిరుపురం రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## కోడూరు స్వర్ణలతా శివకుమార్ ఆర్థికసాయం

**బచ్చన్నపేట, జనవరి 10 ప్రభాతవార్త :**



బచ్చన్నపేట మండలం కోన్నే గ్రామానికి చెందిన గునుగంటి భాగ్య లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యంచెప్పి రూ.5వేలు ఆర్థిక సాయం గ్రామసర్పంచ్ కోడూరు స్వర్ణలతా శివకుమార్‌గౌడ్ అధికారం వచ్చిన పేద ప్రజలను మర్చిపోకుండా అక్కున చేర్చుకుంటున్న సర్పంచ్ గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చల్ల కమలాకర్, చెవుల నరసయ్య, బాలరాజు, గునుగంటి అశోక్, చెవుల కుమారస్వామి, జవ్వాది నరసింహులు, చల్ల రవి, చల్ల నవీన్, కొర్విశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్‌డమ్ ప్రీ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబురాలు



**నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా విజ్‌డమ్ ప్రీ స్కూల్ లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు తెలుగు సంస్కృతి ఉట్టిపడే విధంగా దాని కనుగుణంగా చక్కని వేషధారణతో, అలంకరించుకొని ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా చిన్నారులు ధరించిన దుస్తులు, వేసిన ముగ్గులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది ఆధ్యాత్మికత, కుటుంబం, సంస్కృతిని కలిపే గొప్ప పండుగని, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు, ముగ్గులు, భోగి మంటలు, డూడూ బసవన్నల సందడి, వాటి సంప్రదాయాలతో ఈ పండుగ కళకళలాడుతుందని, ఉమ్మడి కుటుంబాల స్ఫూర్తిని, ఆత్మీయతను పెంపొందిస్తుందని వారు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా మాట్లాడుతూ పంటలు చేతికి వచ్చే సమయం కావడంతో రైతులకు ఇది ఆనందాన్ని, సంపాదనను తెస్తుందని అందుకే అందరూ దీనిని పంటల పండుగ అని అంటారని పేర్కొన్నారు. చెడును విడిచిపెట్టి, మంచిని ఆహ్వానించడం, కొత్త శక్తితో ఉత్సాహంగా జీవించడం, దానధర్మాలు చేయడం, సంప్రదాయాలను పాటించడం ఈ పండుగ ముఖ్యాంశమని అకాడమిక్ చీఫ్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ఇన్చార్జి హారికలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరితా రాణి, దివ్య, మాధవి, రాధిక, స్వాతి, అఖిల, సౌజన్య, రవళి, సుజాత, రజనీ కుమారి, కళ్యాణి, శ్రీలత, భద్రయ్య లతోపాటు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలి



**చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త**

చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండి క్రీడలపట్ల యువత ఆసక్తిని పెంచుకోవాలని పాత మగ్దూంపురం గ్రామ సర్పంచ్ ననుమాస కర్ణాకర్ గౌడ్ బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డిలు అన్నారు. శనివారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ హైస్కూల్లో చెన్నారావుపేట యూత్ ఆధ్వర్యంలో స్వర్గీయ పిట్టల విజయ జ్ఞాపకార్థం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమన్నారు. క్రీడాకారులు ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా క్రీడాకారులకు టీ షర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో కుసుమ నరేందర్, పిట్టల కుమారస్వామి, దుడ్డే వికాస్, డ్యాగల సాయిరాజ్, కుమార్, వార్డు సభ్యులు లక్కరాజు, మూడు రమేష్, యూత్ సభ్యులు కుశాల్, సందీప్, ప్రకాష్, రాంచందర్, అనిల్, ధీరజ్, సాయి వరుణ్, శరత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి కళాశాలలో అలరించిన ముగ్గుల పోటీలు







**చెన్నారావుపేట, జనవరి 10, ప్రభాతవార్త**

మండలంలోని స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ముగ్గుల పోటీలు అలరించాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో పెద్ద ఎత్తున వేడుకలు చేపట్టారు. ఉదయం నుండే విద్యార్థినీలు వివిధ రకాల రంగులతో ముగ్గులు వేశారు. సాంస్కృతి, సాంప్రదాయం ప్రతిభింభించేలా వారు. పోటీలతో ఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థినీలు నూతన వస్త్రాలతో రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. అలాగే కళాశాలలో గాలిపటాలు ఎగరవేయడం వంటివి చేపట్టారు. అలాగే పిండివంటలకు పేరు గాంచిన సంక్రాంతి పర్వదినం ప్రతిబింభించేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం కళాశాల యాజమాన్యం బాధ్యులు మాట్లాడుతూ మనసమాజం ఎంతో విలువైందన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయలను కాపాడుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో జయముఖి ఎడ్యుకేషనల్ సొసైటి జాయింట్ సెక్రటరి టి.విఆర్ఎస్ రెడ్డి, ట్రెజరర్ శంకర్‌రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలి




**నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త**

గ్రామంలో విద్యుత్ సమస్యలు ఎదురైనట్లయితే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవాలని విద్యుత్ శాఖ నర్సంపేట డీఈ పి.తిరుపతి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం గ్రామంలో విద్యుత్ ప్రజాబాట కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాఖ డీఈ మాట్లాడుతూ ఓవర్ లోడ్‌తో తరుచు విద్యుత్ అంతరాయం జరిగిన మరేవిధమైన సమస్యలు ఎదురైన సంబంధిత విద్యుత్ శాఖాధికారులకు సమాచారం అందిస్తే వెంటనే ఆ సమస్య పరిష్కారం అవుతుందని ఆయన తెలిపారు. గ్రామస్తులు విద్యుత్ పోల్ల మధ్య వైరు లూస్ కనెక్షన్‌తో క్రిందికి తాకేలా ప్రమాదం జరిగే పరిస్థితి ఉందని తెలియజేయడంతో దీనికి స్పందించిన అధికారులు వెంటనే లూజ్‌గా వైర్లను గట్టిగా బిగించి అక్కడక్కడ కొత్త విద్యుత్ పోల్లు ఏర్పాటు చేస్తామని గ్రామస్తులకు తెలియజేశారు. విద్యుత్ బకాయిలను సకాలంలో చెల్లించి సిబ్బందికి సహకరించాలని విద్యుత్ పొదుపు మనందరి బాధ్యతని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇంచార్జిఏఈ టీ.మధూకర్, స్థానిక సర్పంచ్ పొదిల్ల వసంత, వార్డు సభ్యులు గ్రామస్తులు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతురాల కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

**నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుకోపెల మురళి నాయనమ్మ రామానుజమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్ శనివారం పరామర్శించడం తో పాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు అనంతరం శ్రద్ధాంజలి ఘటించారు. వీరి వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలి



**నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త**

యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలని గ్రామ సర్పంచ్ మిట్టగడపల లక్ష్మి చిరంజీవి అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం నిర్వహించినటువంటి సీజన్ 7 క్రికెట్ టోర్నమెంట్ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు కొమ్ముక రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ మిట్టగడపల లక్ష్మి చిరంజీవి, నర్సంపేట ఎస్సై అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ రవికుమార్ గౌరవ అధ్యక్షులు తిరుపతి మాట్లాడుతూ వివిధ గ్రామాలలో క్రీడాకారులు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొని క్రికెట్ నైపుణ్యతను యువత చెడు అలవాటుకు దూరంగా ఉండాలి క్రీడాకారులు మానసికంగా ఉల్లాసానికి, శరీరక దృఢత్వానికి ప్రతికలుగా క్రమశిక్షణతో కూడిన మంచి అవలువట్లకు అనుగుణంగా ఉంటూ చదువులు కూడా పోటీతత్వంతో చదువుకుంటూ భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి గ్రామ అభివృద్ధికి దేశాభివృద్ధికి తోడ్పడుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు చేరాలు, హరిప్రసాద్, మల్లయ్య, గ్రామ కరోబార్ శ్రీనివాస్, యూత్ సభ్యులు క్రాంతి కుమార్, రాజు, విజయ్,రమేష్, సచిన్, సుమంత్, అభిలాష్, కిషోర్, పాల్సన్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**నర్సంపేట, జనవరి 10, ప్రభాతవార్త**

పట్టణంలోని బాలాజీ, అక్షరదిస్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి, బాలాజీ విద్యాసంస్థల సెక్రటరీ డాక్టర్ జి.రాజేశ్వర్ రెడ్డి ట్రెజరర్ డాక్టర్ ఏ .వనజ, బాలాజీ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఏ కీర్తన రెడ్డి, బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రాజు, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ఇష్టాలను తెలుసుకొని చదువుతోపాటు ఇతర రంగాలపై ప్రాధాన్యత చూపే విధంగా ప్రోత్సహించాలన్నారు. అంతేకాకుండా తల్లిదండ్రులు పిల్లలపై చూపించే శ్రద్ధ వారు మాకు అందించే సహకారం మరువలేనిది అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు యాజమాన్యంతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన పెద్ది

**నల్లబెల్లి, జనవరి 10, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన తిరుకోపెల సుదర్శన్ తల్లి రామానుజమ్మ అనే వృద్ధురాలు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించడంతో పాటు శవయాత్రలో పాల్గొని ఘన నివాళి అర్పించారు. వీరి వెంట ఉపసర్పంచ్ గుమ్మడి వేణు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఉపాధిని దెబ్బతీయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. గాంధీ పేరును తొలగించి ఆయన ప్రతిష్ఠను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించకోక తప్పదన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని యెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. .. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలన్న ఎమ్మెల్యే జీఎస్సార్ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటేలా, ప్రతీ ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ రెండేళ్ల కాలంలో భూపాలపల్లి మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే మన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో సాధించిన పురోగతిని ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ముందుకువెళ్లాలని సూచించారు. క్రమశిక్షణ, ఐక్యతతో ముందుకెళ్తే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.




## ఏజెంట్ కు ఘన సన్మానం

**భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలో ప్రమోషన్ పై వచ్చిన, వన్ గ్రూప్ ఏజెంట్గా డిప్యూటీ జనరల్ మేనేజర్ మునుకుంట్ల తిరుపతి గారిని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేటీకే ఫైవ్ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా శాలువా కప్పు పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. వి మల్లికార్జునరావు, పి నారాయణమూర్తి, భోగ రమేష్, జొన్న రాజు, బి రమేష్, బి వెంకటేశ్వర్లు, శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు

## వేడుకగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన సర్పంచ్ మోని**

**రేగొండ జనవరి 10 ప్రభాతవార్త :**



ముందస్తు సంక్రాంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని వాణి విద్యా నికేతన్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వ్ రజిన్ కుమార్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో విద్యార్థులు సంక్రాంతి వేషధారణలు వేసి అలరించారు. విద్యార్థులు రంగవల్లిలు వేసి వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వారణాసి మోనిక అజయ్, ఉపసర్పంచ్ ఎల్లండి నరేష్ హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోనిక మాట్లాడుతూ భవిష్యత తరాల వారికి మన సాంప్రదాయాలు, కట్టుబాటులు, పండుగలు గుర్తుఉండేలా నిర్వహించడం ఆనం దంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను, భోగి పండ్ల యొక్క సాంస్కృతిక, సామాజిక ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరి ంచారు. విద్యార్థులు సాంప్రదాయ సాంస్కృతిక వేషధారణలో పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు శోభన్ గౌడ్, ఉపాధ్యాయులు రమేష్, రవీందర్, తిరుపతి, దేవేందర్, చంద్ర మొగిలి, ఓంకార్, సుమన్, ఐలయ్య, స్వప్న, కరుణ శ్రీ, ఆసిఫియా, రాధిక, ఉజ్వల, అబేధా, శిరోమణి, సుమలత, షాహిదా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు .

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**మొగుళ్లపల్లి, జనవరి10: ప్రభాత వార్త:**

మండల కేంద్రాన్ని చెందిన కోడారి ఎల్లమ్మ, బంగ్లాపల్లి గ్రామానికి చెందిన కరాబు బాపూజీ, పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన నేర్పటి లింగమ్మ, నేర్పటి పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాలను శనివారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, వరంగల్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్రావులు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రఘాడ సానుభూతి తెలిపారు. వారి వెంట బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గుడిమల్ల రమేష్, బీఆర్ఎస్ నాయకులు దేవునూరి కుమారస్వామి, చెక్క శ్రీధర్, కరాబు మలహల్ రావు, అన్నబోయిన కుమార్, నేతాజీ, అరికాంతపు అన్నారెడ్డి, రాస ప్రశాంత్, కొడారి శ్రీనివాస్, బండారి బిక్షపతి, బండారి కుమారస్వామి, బాషిక కుమారస్వామి, కొడారి ఓదెలు, నల్లబీమ్ సత్యం తదితరులు ఉన్నారు...



## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**టేకుమట్ల జనవరి 10 ప్రభాతవార్త:**



టేకుమట్ల మండల కేంద్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా పలు కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రథమ సంస్థ కోఆర్డినేటర్ బాబు మైస పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ. టేకుమట్ల మండల కేంద్రంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఎలక్ట్రిషన్, బ్యూటిషి యనే నర్సింగ్, హోటల్ మేనేజ్మెంట్, మెకానికల్, డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇచ్చి పలు సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. 52 రోజుల కాల వ్యవధితో శిక్షణ ఇవ్వబడును. శిక్షణ సమయంలో ఉచిత వసతి భోజన సౌకర్యం ఉంటుంది. వరంగల్, హైదరాబాద్ పట్టణాలలో శిక్షణ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఐటిఐ, డిగ్రీ, డిప్లమా, ఒకేషనల్ కోర్సులు చదువుకొని. 18 నుండి 30 సంవత్సరాల వయసు కలిగిన యువతి, యువకులకు తేదీ 13.01.2026 న ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తమ జిరాక్స్ పత్రాలతో టేకుమట్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు జాబ్ మేళాకు హాజరు కాగలరని అన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9014697041కు సంప్రదించగలరని అన్నారు.

## నాపై దాడి చేసిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలి

**మాల మహానాడు పోరాట సమితి రాష్ట్ర నాయకులు మధుకర్**

**రేగొండ జనవరి 10 ప్రభాతవార్త :**



నాపై దాడి చేసిన వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని మాల మహానాడు రాష్ట్ర నాయకులు పొన్నగంటి మధుకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రేపాక గ్రామానికి చెందిన మధుకర్ పై అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు గుర్రం బాబు చెప్పులతో దాడి చేసినట్లు పేర్కొన్నారు. తన అవసరం నిమిత్తం మహిళా సంఘం సిప గుర్రం అనూష తో తన భార్యను మహిళా సంఘం లో చేర్పుకోవాలని అడగడంతో అకారణంగా నాపై దాడి చేశారని ఆరోపించారు. మహిళా సంఘం సిప గుర్రం అనూష తో పాటు వార్డు సభ్యులు గుర్రం బాబు, అతని కుమారుడు మహేష్ తో కలిసి తనపై దాడి చేసినట్లు తెలిపారు. ఈ విషయం స్థానిక సర్పంచ్ గుల్ల తిరుపతి స్వప్న చూస్తుండగానే జరిగినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి చేయడం కాకుండా నానా బూతులు తిట్టి తనను మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు. తనపై దాడి చేసిన వారిపై, ప్రోత్సహించిన వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**భూపాలపల్లి, జనవరి 10, ప్రభాతవార్త**



భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి , వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్ !! భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగను ప్రజలతో కలిసి ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళల సృజనాత్మకత, మన సంస్కృతి ఉట్టిపడేలా ఎంతో అద్భుతంగా ముగ్గులు వేశారన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను ప్రోత్సహిస్తూ, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, తెలంగాణ సంస్కృతి పరిరక్షణకు బిఆర్ఎస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉందన్నారు. పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతి రాకపోవచ్చు, అంత మాత్రాన ఎవరూ బాధపడవద్దన్నారు. ఒజ్జపల్లి సుమలత మొదటి బహుమతి రూ. 5016/, తోట సిరివల్లి రెండవ బహుమతి రూ. 3016/, సిహెచ్ తిరుపతి మూడవ బహుమతి రూ. 2016 లను గెలుచుకున్నారు. అదే విధంగా మొదటి ఐదుగురు దివ్య, మల్లీశ్వరి, శైలజ, రమ్య, స్వర్ణలత గార్లు కన్సలేషన్ ప్రైజ్ రూ. 1000/ చొప్పున గెలుపొందారు పోటీలో పాల్గొన్న ప్రతిఒక్కరికి బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపాలిటీ మహిళలు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలకు ఊరేళ్తున్నారా.. జాగ్రత్తలు పాటించండి

**-జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పండుగలకు వెళ్తే తగిన జాగ్రత్తలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు. సంక్రాంతికి ఊరెళ్లే వారు ఇళ్లు, షాపులు, అపార్ట్‌మెంట్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదని, వాహనాలను రోడ్లపై నిలుపకుండా



ఇళ్లలో పార్కింగ్ చేయాలని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచకూండా మీతో పాటు తీసుకెళ్లాలని, ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిదన్నారు. సీసీ కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలని, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రజలు పోలీస్ గస్తీకి సహకరించాలని, బీట్ కానిస్టేబుల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా ఫోన్ నెంబర్‌ను పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలన్నారు. అనుమానాస్పద కదలికలపై డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టేది..?

**బయ్యారం,జనవరి10,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలోని బంజరా తండా గ్రామాన్ని అనుకొని ఉన్న పాకాలేరు నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై అధికారులకు రైతులు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని, ఆధారాలతో స్వయంగా వాహనాల వీడియోలు, ఫోటోలు తీస్తున్నా ఫలితం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రాత్రికి రాత్రే అక్రమార్కులు అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా చేస్తుండడంతో ఇసుక తరలిపోగా వ్యవసాయ, బోరుబావులు ఎండిపోయి నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. పూర్తి ఆధారాలతో చూపెట్టినా అధికారులు అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## ఎన్ఆర్ఐ దంపతుల దాతృత్వం

**బయ్యారం,జనవరి10,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం సత్యనారాయణపురం గ్రామ వాస్తవ్యులు ప్రస్తుతం అమెరికాలో ఉంటున్న కోనేరు దైవాదీనం-వెంకటేశ్వర రావు దంపతులు కోదండరామాలయ కమిటీకి లక్ష రూపాయలు అందజేశారు. రామాయల అభివృద్ధి, ఆలయ అనుబంధంగా ఉన్న ఫంక్షన్ హాల్ అభివృద్ధికి తమవంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీకి తెలిపారు. దైవాదీనం-వెంకటేశ్వర రావు లను కమిటీ తరుపున శాలువాతో ఘనంగా సత్కరించి వారి కుటుంబ సభ్యులకు శ్రీకోదండ సీతారామచంద్ర స్వామి అనుగ్రహం, ఆశీస్సులు ఉండాలని దేవాలయ కమిటీ తరుపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే కోరంను సన్మానించిన సర్పంచ్ పార్వతి

**గార్ల,జనవరి10,ప్రభాతవార్త:**



ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం మేజర్ గ్రామ పంచాయతీని సందర్శించగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పార్వతి, ఉపసర్పంచ్ జరీనాబేగం, వార్డు సభ్యులు ఘనంగా స్వాగతించారు. పంచాయతీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్యను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామి ఇచ్చారు.

## చైనా మాంజా అమ్మకాలపై అటవీ అధికారుల తనిఖీ

**బయ్యారం,జనవరి10,ప్రభాతవార్త:**



గాలిపటాలను ఎగురవేసేందుకు ఉపయోగించే చైనా మాంజా అమ్మకాలపై బయ్యారం అటవీ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. పక్షి జాతులకు ప్రమాదాన్ని కలిగించే సింథటిక్, గాజుతో తయారుచేసిన పదునైన మాంజా ఉపయోగాన్ని, అమ్మకాలను ప్రభుత్వం నిషేదించిన నేపథ్యంలో బయ్యారం అటవీశాఖ దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. బయ్యారం మండలకేంద్రంలో అటవీ అధికారులు గాలిపటాలు, మాంజాలు విక్రయించే దుకాణాలను తనిఖీలు చేస్తున్నారు. గాలిపటాలను ఎగురవేసేందుకు కాటన్ మాంజాలను మాత్రమే వినియోగించాలని, ఎంతో పదునుగా ఉండే సింథటిక్, గాజు వాడకం వలన ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పక్షిజాతికి ప్రాణాపాయం ఉంటుందని చెబుతూ అటవీ అధికారులు మాంజా వాడకాలపై అవగాహన కలిగిస్తున్నారు. ప్రమాదకరమైన మాంజా వాడకం వలన ఏ ప్రాణికైనా నష్టం జరుగుతుందని అందువల్ల దానిని తయారుచేయడం, వాడడం, అమ్మడం చేయవద్దని తెలిపారు. హాజి కలిగించే మాంజా వాడకం వలన ఎక్కడైన పక్షకులకు గాయాలైతే అందుకు కారణమైన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డిఆర్ఓ రమేష్, ఎఫ్‌బిఓ శంకనర్, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## సారాయి విక్రయిస్తున్న వ్యక్తులకు రిమాండ్

**మహబూబాబాద్ క్రైమ్,జనవరి10,ప్రభాతవార్త:** సారాయి విక్రయిస్తున్న, సారాయి తయారికి నల్లబెల్లం సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులకు జిల్లా జడ్జి జ్యూడిషియల్ రిమాండ్ విదించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కురవి రైల్వేగేటు, అనంతారం, కురవి మండలంలోని పిల్లిగుండ్లతండ ప్రాంతాల్లో శనివారం దాడులు నిర్వహించి ట్రైన్ ద్వారా బెల్లం రవాణా చేసి సారాయి తయారు చేస్తూ, అట్టి సారాయి తయారికి నల్లబెల్లం సరఫరా చేస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులు గుగులోతు నిజ్జు, గుగులోతు దేశు లను అరెస్ట్ చేసి వారి నుండి 80కేజీల నల్లబెల్లం, ఐదు లీటర్ల సారాయి, వాటి రవాణాకు ఉపయోగించిన హోండా యాక్టివాను సీజ్ చేసినట్లు తెలిపారు. నిందితులను అడిషనల్ జెడ్జి ముందు ప్రవేశపెట్టగా జడ్జి వారికి 14రోజుల రిమాండ్ విదించడం జరిగిందని జడ్జి ఆదేశాల మేరకు వారిని మహబూబాబాద్ సబ్‌జైలుకు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా సారాయి తయారుచేసినా, విక్రయించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎక్సైజ్ ఎస్సై అశోక్, హెడ కానిస్టేబుల్ మధు, కానిస్టేబుల్ శాలెం రాజు తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## శోకసంద్రంగా సాగిన యువతుల అంతిమయాత్ర

**-ఖననంలోనూ వీడని స్నేహబంధం**

**-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే**

**గార్ల,జనవరి10,ప్రభాతవార్త:**



ఆర్థిక ఇబ్బందులను సైతం ఎదుర్కొని పిల్లల ఉన్నత చదువులకై కానరాని అమెరికాకు పంపిని కుటుంబాన్ని ఆర్థిక ఎదుగుదలకు, తల్లిదండ్రుల ఆశయాలను తీర్చే లక్ష్యంగా ఉన్నత చదువు పూర్తి చేసుకున్నా.. ఉద్యోగ అన్వేషణలో విది వక్రీకరించి రోడ్డు ప్రమాద రూపంలో ఆశయ, లక్ష్యాలను చేరుకోలేక అనంతలోకాలకు చేరిన యువతుల విషాద విషయం విధితమే.. ఇటీవల అమెరికాలోని కాలిఫోర్నియాలో రోడ్డు ప్రమాదంలో మృత్యువు కబళించిన గార్ల మండంలో గార్లకు చెందిన పుల్లఖండం నాగేశ్వరరావు-సరిత దంపతుల కూతురు మేఘనరాణి, ముల్కనూరు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ కడియాల కోటేశ్వరరావు రేణుక దంపతుల చిన్నకూతురు భావనల విగత జీవుల కోసం కన్నీటి బరువెక్కిన గుండెలతో గత 13రోజులుగా తల్లిదండ్రులు బంధువులు ఎదురుచూపులు. చివరికి శనివారం గార్ల సొంత నివాసాలకు చేరిన యువతుల పార్థివదేహాలు. విషయం తెలుసుకున్న మండలవాసులు తండోపతండాలుగా తరలివచ్చారు.

**-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే:** ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, పార్టీ నాయకులు యువతుల భౌతికకాయాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. వేరువేరు కుటుంబాల్లో జన్మించినా బాల్యం నుండి ఇద్దరు కలసి చదువులను పూర్తిచేసి ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లి ఉన్నత చదువులను పూర్తిచేసుకున్నారు. క్రిస్మస్ సెలవుల రావడంతో హాలిడేస్ ట్రిప్పు వీరి జీవితాలు సగంలోనే మృత్యువు రూపంలో ముగిశాయి. చదువులో, మృత్యువులోనూ కలసి అంత్యక్రియలోనూ కలసి చివరకు ఒకేచోట ఇద్దరిని ఖననం చేయడం బాల్యం నుండి చావు ఖననం వరకు విడదీయరాని స్నేహబంధం ఇది చరిత్ర పుటల్లో నిలిచిపోయిందని మంల ప్రజలు కన్నీటి పర్యాంతమయ్యారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**-తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్**

**చిన్నగూడూరు,జనవరి10,ప్రభాతవార్త:** ఆకేరువాగు పరిసర ప్రాంతాలను శనివారం తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్ పరిశీలించారు. అక్రమంగా పర్మిషన్ లేకుండా ఇసుక రవాణా చేసినా, నిలువ చేసినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసు నమోదు చేయడంతో పాటు ట్రాక్టర్‌ను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. డిఎస్పి వెంట మరిపెడ సీఐ రాజ్‌కుమార్‌గౌడ్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే డా.మురళినాయక్

## రావిరాల రూ.52లక్షలు,రాజులకొత్తపల్లి రూ.1కోటి 45లక్షల చెరువు కట్టల పునరుద్ధరణ పనులు ప్రారంభం

*నెల్లికుదురు,జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని రావిరాల,రాజులకొత్తపల్లి చెరువు కట్టలను శాశ్వతంగా నిలచిపోయేలా నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని స్దానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ సంభందిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.శనివారం మండలంలోని రావిరాల,రాజులకొత్తపల్లి చెరువు కట్టలను జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళినాయక్‌తో కలిసి పనులను ప్రారంభించారు.అనంతరం అయా గ్రామాల చెరువు కట్టలవద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత సంవత్సరం 2024ఆగష్టులో కురిసిన అతిభారీ వర్షాలకు రాజులకొత్తపల్లి చెరువు 5చోట్ల తెగి.,అచెరువు నీరు రావిరాల చెరువులోకి వరద రావడంతో రావిరాల చెరువు తెగడంతో రైతాంగానికి నష్టం జరిగిందన్నారు.నియోజకవర్గంలో పలు గ్రామాల్లో తెగిని చెరువు కట్టల మరమత్తు పనులను రూ.50లక్షలలోపు ఉండటంతో అప్పడికప్పుడే చేయించి రైతాంగం పంటలకు నష్టం జరుగకుండా చూశామని,కానీ రావిరాల,రాజులకొత్తపల్లి చెరువు కట్టల మరమత్తులకు కోసం రూ.50లక్షలకు పైగా మంజూరి కావల్సి రావడంతో కొంత సమయం పట్టిందన్నారు.ప్రస్తుతం నెల్లికుదురు మండలంలోని ఈ రెండు చెరువులు రావిరాలకు రూ.52లక్షలు,రాజులకొత్తపల్లికి రూ.1కోటి 45లక్షలు నిధులు మంజూరై,పనులను ప్రారంభించుకున్నామన్నారు.చెరువు కట్టలను నాణ్యతతో కూడిన పనులు చేపట్టేలా,రైతాంగంతోపాటు అయా గ్రామాల ప్రజలు హర్షించేలా పనులు చేయాలని,ఇందులో ఏమాత్రం తేడా వచ్చినా అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.రావిరాల గ్రామంలో మరో 50ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి,వరద ముంపుకు గురైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.అయా కార్యక్రమాల్లో అయా గ్రామాల సర్పంచ్‌లు కత్తుల కళ్యాణియాకన్న,కొండ జనార్దన్‌రెడ్డి,ఇంచార్జీ ఎంపిఓ కడారి ఉమేష్,ఐబి ఈఈ సురేష్,డిఈ రాందాసు,ఏఈ సుష్మ, పంచాయతీ కార్యదర్శి అరుణ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు యాదవరెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు సత్యపాల్‌రెడ్డి,డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,జిల్లా నాయకులు కాసం లక్ష్మారెడ్డి,మండల పార్టీ అద్యక్షులు ప్రభాకర్‌గౌడ్,సర్పంచ్‌లు పులి వెంకన్న,అశోక్, బాలకృష్ణ,రావిరాల ఉపసర్పంచ్ తరుణ్,గ్రామశాఖ అద్యక్షులు బండపెల్లి కృష్ణ,సత్యానారయణ,రాజులకొత్తపల్లి మాజీ ఎంపిటీసి గోవర్దన్,గ్రామశాఖ అద్యక్షులు దేగల వెంకన్న,ఉపసర్పంచ్ దేగల గణేష్,తూళ్ళ ప్రణయ్,వేణు వివిధ గ్రామాల నాయకులు ఇట్టె దేవేందర్‌రెడ్డి,నెల్లికుదురు ఉప సర్పంచ్ మంచాల వెంకటేశ్వర్లు,కొప్పు శ్రీనువాస్,వెన్నం క్రాంతి,పులి నర్సయ్య,సలుగు వీరేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.









## బీఆర్ఎస్ పార్టీకి స్వామి నాయక్ రాజీనామా...

*తొర్రూరు జనవరి 09 ప్రభాతవార్త*

బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకులు జాటోతు స్వామి నాయక్ బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు తన రాజీనామా లేఖను మాజీ మంత్రి దయాకర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు కు పంపించానని తెలిపారు ఈ సందర్భంగా స్వామి నాయక్ మాట్లాడుతూ గత దశాబ్దన్నర కాలంగా బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశానని ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టీక్యా తండా, భోజ్యా తండాల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించడంలో ముందుండి పని చేశానని. మాజీ మంత్రి ఏ పని అప్పచెప్పిన తూచా తప్పకుండా కష్టపడి పనిచేసిన తగిన గుర్తింపు ఇవ్వలేదని వాపోయారు అంతేకాకుండా,తనకు అవకాశాలు కల్పించకుండా అన్యాయం చేశారని, మంత్రిగా ఉన్న సమయంలో దయాకర్ రావు తనకు ఏ పదవి ఇవ్వలేదని తెలిపారు. బిఆర్ఎస్ తో బంధం తెగిందని, త్వరలోనే తన రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు...

## హై లెవెల్ కల్వర్టను నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

*నెల్లికుదురు,జనవరి10,ప్రభాతవా*

రాజులకొత్తపల్లి గ్రామానికి రావడానికి మధ్యలో ఉన్న కల్వర్టు వర్షానికి ధ్వంసం కావడంతో,దాని స్థానంలో హై లెవెల్ కల్వర్టను తక్షణమే నిర్మించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కొండా జనార్ధన్ రెడ్డి తో పాటు, బి ఆర్ఎస్ గ్రామ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్కు వినతి పత్రం



అందించారు. శనివారం చెరువు కట్ట పునరుద్ధరణ పనులకు రాజులకొత్తపల్లికి వచ్చిన మహబూబాబాద్ ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం ఇచ్చిన అనంతరం రాజులకొత్తపల్లి గ్రామ సర్పంచ్ కొండ జనార్దన్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుళ్ళ వివేక్, గ్రామపార్టీ అధ్యక్షులు చీనూరు మధుకర్ మాట్లాడుతూ..... రాజులకొత్తపల్లి కల్వర్ట్ తెగడం వలన గ్రామ ప్రజలు, రైతులు, విద్యార్థుల రాక పోకలకి ఇబ్బంది గా ఉండటం తో పాటు వర్షాలు పడ్డప్పుడు నీరు రోడ్ పై నుండి ప్రవహించడం వలన రైతుల పంట నష్టం అవుత ఉంది కావున వెంటనే హై లెవెల్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలనీ కోరడం తో పాటు 2వ విడుత ఇందిరమ్మ ఇండ్లలో అయినా పార్టీ, కార్యకర్తలకి కాకుండా నిజమైన నిరు పేద కుటుంబాలకి లబ్ది జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు సభ్యులు దేగల రమేష్ బీజేపీ నాయకులు బొల్లంపెల్లి విజేందర్, రామచంద్రు, హరికృష్ణ,మహేష్ బిఆర్ఎస్ నాయకులు దేగల వెంకన్న, శీలం నగేష్, గజ్జెల సుందర్ జిలుకర వేణు, వాళ్లబోజు హరీష్, ఎండ్ షరీఫ్ పాల్గొన్నారు.

## రెడ్డి సేవాసంఘం అధ్యక్షునిగా బొబ్బిలి మహేందర్ రెడ్డి

### కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

*ఇనుగుర్తి, జనవరి 10, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో శనివారం రోజున ఇనుగుర్తి రెడ్డి సేవా సంఘం 14 వ వార్షిక సమావేశం గంజి రామ్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు గంజి జనార్ధన్ రెడ్డి, బొబ్బిలి మల్లారెడ్డి (టీచర్) ల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధికారులు తెలిపారు. నూతన కమిటీ గురించి వారు మాట్లాడుతూ.. 2026 2028 రెండు సంవత్సరాల టర్మ్ కు గానూ.. ఇనుగుర్తి మండల రెడ్డి సేవా సంఘ అధ్యక్షుడిగా బొబ్బిలి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అనుమాండ్ల యాకూబ్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వీరితో పాటూ.. ఉపాధ్యక్షుడిగా కొడకండ్ల నరేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా అనుమాండ్ల క్రిష్ణా రెడ్డి, కోశాధికారిగా పరిపాటి వెంకట రెడ్డి, ముఖ్య సలహాదారులుగా పరిపాటి సంజీవ రెడ్డి, మాడుగుల దేవేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బొబ్బిలి మల్లారెడ్డి, మాసిరెడ్డి యాకుబ్ రెడ్డి, గంజి తిరుపతి రెడ్డి, పరిపాటి రాజేందర్ రెడ్డి, అడిట్ కమిటీ సభ్యులుగా కొప్పుల సత్తిరెడ్డి, గంజి వీరేందర్ రెడ్డి, ఇనుగుర్తి మండల సోషల్ మీడియా కన్వీనర్ గా బొబ్బిలి రంజిత్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైన బొబ్బిలి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన రెడ్డి సేవా సంఘ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇనుగుర్తి మండలంలో అన్ని మేజర్ గ్రామాలకు కమిటీలను పూర్తి చేసి రెడ్డి సేవా సంఘాన్ని బలోపేతం చేసేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.





## జిట్ట.వీరప్రకాష కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు

*కాజిపేట్ మండల్ జనవరి10(ప్రభాతవార్త)*

గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ పరిధిలోని మడికొండ గ్రామానికి చెందిన జిట్ట. వీరప్రకాష్(కన్నయ్య)ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్, అధికారి, కేఆర్. నాగరాజు, ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి

*కాజిపేట్ మండల్ జనవరి10(ప్రభాతవార్త)*

హైదరాబాద్ మల్లిక కన్వెన్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర హచ్ కమిటీ చైర్మన్ సబ్జాదే నషాన్ కాజీపేట దర్గా పీఠాధిపతి జనాబ్ సయ్యద్ కుసుర్ భాష సాహెబ్ చిన్న కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న గ్రేటర్ మున్సిపాలిటీ లోని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి

## 12న గ్రామపంచాయతి ముగ్గుల పోటీ

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గూడూరు గ్రామపంచాయతి పాలకవర్గం ఆధ్వర్యంలో ఈనెల 12న ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ తెలిపారు. గూడూరు అంగడి సెంటర్‌లో ఈ ముగ్గుల పోటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముగ్గుల పోటీలో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ముగ్గులు వేసే మహిళలు ముగ్గు పిండి, రంగులు వారే వెంట తెచ్చుకోవాలని, ఆసక్తి గల మహిళలు ఈ ముగ్గుల పోటీలో పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేసారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు
## సోమనాథ్ సమగ్రతకు నీరాజనం

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

సోమనాథ్ స్వాభిమాన సంవత్సర వేడుకల్లో భాగంగా స్థానిక సనాతన శివాలయంలో శనివారం ఓంకార మంత్రాన్ని పఠించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కౌన్సిలర్ మేర్గు మల్లయ్య, దేను సురేష్‌లు మాట్లాడుతూ హిందూ విశ్వాసం, నాగరికతకు సంబంధించిన చిహ్నంగా ఉన్న సోమనాథ ఆలయంపై అనాగరిక దండయాత్ర జరిగి ఇప్పటికి వెయ్యి సంవత్సరాలైందని, దీనికి గుర్తుగా 2026 సంవత్సరాన్ని సోమనాథ్ స్వాభిమాన పర్వంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. అయితే 75 సంవత్సరాల క్రితమే అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సోమనాథ్ ఆలయాన్ని భక్తుల కోసం తెరిచారన్నారు. ఆలయంపై 1026 సంవత్సరంలో జనవరి 8 నుండి మూడు రోజుల పాటు దండయాత్ర కొనసాగిందని, ఈ హృదయ విదారక గాయాన్ని స్మరించుకుంటూ శనివారం దేశ వ్యాప్తంగా సోమనాథ్ సమగ్రతకు నిరాజనమర్పించే కార్యక్రమాలు శివాలయాల్లో చేపట్టారని, అందులో భాగంగానే గూడూరు శివాలయంలో కూడా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, అనిల్, అజయ్, మురళి పాల్గొన్నారు

## సెలవులు పక్కన పెట్టి సేవా కార్యక్రమాలు

### మట్టెవాడలో ఏడురోజు ఎన్ఎస్ఎస్ శిబిరం

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు సంక్రాంతి సెలవులకు ఇంటిదారి పట్టగా గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మాత్రం సేవా కార్యక్రమాల కోసం పల్లెదారి పట్టారు. జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లుగా మారుమూల గిరిజన గ్రామాలకు వెళ్లి పారిశుద్య పనుల నిర్వహణతో పాటు పలు అంశాల్లో ప్రజలను చైతన్య పరచే ప్రక్రియ నిర్వహిస్తున్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మట్టెవాడ గ్రామపంచాయతి పరిధిలో శీతాకాల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసారు. ఈనెల 6న శిబిరాన్ని ప్రారంభించగా మట్టెవాడతో పాటు పంచాయతి పరిధిలోని ఆవాసప్రాంతాల్లో వీధులను, మురికి కాల్వలను శుభ్రం చేయడం వంటి పనులతో పాటు హౌజ్‌హోల్డ్ సర్వే నిర్వహిస్తున్నారు. సామాజిక అంశాలపై అవగాహన కలిగిస్తున్నారు. శిబిరాన్ని సందర్శిస్తున్న అధ్యాపకులు, ఇతర అతిథులు విద్యార్థులకు పలు అంశాల్లో మార్గదర్శనం చేస్తున్నారు. యోగా, మెడిటేషన్ చేయిస్తున్నారు. కాగా ఏడోరోజు శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థులు మట్టెవాడ శివారులోని నేలవంచ గ్రామానికి వెళ్లి అక్కడ కూడా వీధుల వెంట ఉన్న పిచ్చి చెట్లను తొలగించి శుభ్రం చేసారు. సైడ్‌డ్రైయిన్స్‌లో మట్టి తొలగించారు. గృహ సందర్శన కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నం వేళ శిబిరానికి హాజరైన కళాకారుడు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో అమ్మ, రైతు, చెట్టు, ప్రకృతి అంశాల గురించి తన పాటల ద్వారా వివరించారు. అనంతరం మట్టెవాడ గ్రామ ఆశ్రమపాఠశాల ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి అందించాల్సిన సేవల గురించి, వ్యక్తిత్వ వికాసం, అభివృద్ధి గురించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ పరుశురాములు, సీనియర్ జర్నలిస్టు వెంకట్రామనర్సయ్య, విశ్రాంత ప్రిన్సిపాల్ మంగపతిరావు, అధ్యాపకులు శ్రీధర్‌సింగ్, రవికుమార్, చిట్టిబాబు, హెచ్‌డబ్ల్యుఒ శ్రీకాంత్ పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై పోలీసు సేవలు

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

జాతీయ రహదారిపై శనివారం గూడూరు పోలీసులు సేవా కార్యక్రమం



నిర్వహించారు. ఇటీవల ఖరీఫ్‌లో సాగు చేసిన ధాన్యాన్ని రైతులు హైవేపై ఆరబెట్టిన సమయంలో ఏర్పాటు చేసిన మట్టి కుప్పలు వాహనదారులకు ప్రమాదకరంగా ఉండడంతో వాటిని తొలగించే ప్రక్రియ చేపట్టారు. ఈమేరకు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి స్వయంగా వెంట ఉండి డోజర్ సాయంతో మచ్చర్ల సమీపంలోని జాతీయ రహదారికి ఇరువక్కల ఉన్న మట్టి కట్టలను తొలగించి శుభ్రం చేయించారు. దీంతో ఈ మార్గంలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా తయారైంది.

## వెదజల్లే పద్ధతిలో వరి సాగు మేలు

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేసే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ఎన్నో ప్రయోజనాలున్నాయని జిల్లా వ్యవసాయాధికారి



సరిత అన్నారు. మండలంలోని బొద్దుగొండలో శనివారం క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు ఈ విధానంపై అవగాహన కలిగించారు. ఈ పద్ధతి ద్వారా కూలీల ఖర్చు ఆదా అవుతుందని, నీటి వినియోగం తగ్గుతుందని, పంట త్వరగా చేతికి వస్తుందని వివరించారు. అదే విధంగా రైతుబీమా, సబ్సిడీలు, రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందడానికి ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించారు. పిఎం కిసాన్ సాయానికి ఇది తప్పనిసరన్నారు. సమీప మీ సేవా కేంద్రాల్లో రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చన్నారు. మండలంలో తగినంత యూరియా సరఫరా జరుగుతుందని, రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లా అధికారిణి వెంట ఎఓ అబ్దుల్‌మాలిక్, ఎఇఒ మనోజ్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

*గూడూరు, జనవరి 10, ప్రభాతవార్త*

మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు రాగల్ల కుమారస్వామి తల్లి భద్రమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా గ్రామ సర్పంచ్ జవహర్, ఉపసర్పంచ్ కట్ల విష్ణుకుమార్‌లు శనివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10వేల ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో శోభన్‌రెడ్డి, దుర్గయ్య, సూర్యనారాయణ, రాఘవరెడ్డి, పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.






## పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి

*కొత్తగూడ, జనవరి 10, ప్రభాత వార్త*

ఏజెన్సీ లో సాగులో ఉన్న పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగయ్య, సీ ఐ టీ యూ రాష్ట్ర నాయకులు సాదుల శ్రీనివాస్ లు కోరారు. మండలంలోని వేలుబెల్లి గ్రామంలో శనివారం జిల్లా అధ్యక్షులు నక్క సైదులు ఆధ్వర్యంలో పోడు రైతుల సాధన కమిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీలో పోడు సాగు చేస్తున్న గిరిజనులతో పాటు గిరిజనేతరులకు హక్కు పత్రాలు ఇవ్వాలని అన్నారు.



కొత్తగూడ, గంగారం, గూడూరు ప్రాంత గిరిజనేతర రైతులు అధిక సంఖ్యలో పాదయాత్ర ద్వారా మానుకోటకు చేరుకొని రైతులు పోడు హక్కులను సాధించలన్నారు. ఎన్నికల ముందు గత టిఆర్ఎస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పోడు భూములకు హక్కు కల్పిస్తామని గద్దెనెక్కి పట్టించుకోలేదన్నారు. అదేవిధంగా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గిరిజనేతరుల పోడు భూములకు హక్కు కలిపిస్తామని గద్దె నెక్కి వెన్నుపోటు పొడుస్తుందన్నారు. అందుకే పోడు రైతులు ఐక్యమత్యంతో పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బట్టు సారయ్య, కొనుకటి సంపత్, రాజం నర్సయ్య, శ్రీనివాస్, కుమారస్వామి, మల్లయ్య, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## పీడీఎస్‌యు జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### - అధ్యక్షులుగా బి.అజయ్
### - ప్రధాన కార్యదర్శిగా బి.నరసింహారావు

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీలోని హ్యూమానిటీస్ బిల్డింగ్ లో గల హిస్టరీ సెమినార్ హాల్ లో జరిగిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) వరంగల్ హన్మకొండ జిల్లా 23వ మహాసభలో 23మందితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పి.డి.ఎస్.యు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ తెలిపారు. వరంగల్‌హన్మకొండ జిల్లా అధ్యక్షులుగా బోయినపల్లి అజయ్, ప్రధాన కార్యదర్శిగా బి.నరసింహారావు లతో పాటు ఉపాధ్యక్షులుగా పి.అనూష, వినయ్, బి. బాలకృష్ణ, గణేష్ లు, సహాయ కార్యదర్శులుగా అలువాల నరేష్, వి.కావ్య, వంశీ, సంగీత కోశాధికారిగా షరీఫ్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా పృధ్విరాజ్, అనిల్, వెంకటేష్, అరుణ్, కార్తీక్, శ్రీధర్, విష్ణు, సాయిచంద్, శ్యామ్,బబ్లు, ప్రసన్న, డి.అర్చనలు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా బి.అజయ్,బి.నరసింహారావు లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, విద్యార్థుల హక్కులు, శాస్త్రీయ విద్య సాధన కోసం రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.అనంతరం మహాసభ పలు తీర్మానాలను ఆమోదించింది.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

*హసన్ పర్తి, జనవరి 10, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన మహేందర్ అనుమానాస్పద స్థితిలో శనివారం సాయంత్రం ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం మహేందర్ కొంతకాలంగా పేకాటకు, మద్యపానానికి బానిసగా మారి స్థిరాస్తులను అమ్ముడంతో కుటుంబంలో కొలతలు చోటుచేసుకున్నాయి. మహేందర్ కు భార్య, కూతురు ఉన్నారు. మహేందర్ వ్యవహారాన్ని భరించలేక భార్య పది రోజుల క్రితం తన పుట్టింటికి బిడ్డతో సహా వెళ్లినట్లు తెలిపారు. దీంతో మహేందర్ ను అదుపు చేసేవారు ఎవరు లేకపోవడంతో మరింత విచ్చలవిడిగా మద్యం సేవించడం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. అదే క్రమంలో శనివారం పొద్దంతా మద్యం సేవించి సాయంత్రం ఇంటికి చేరుకున్నట్లు సమీప బంధువులు తెలిపారు. ఇంటిలో ఎవరూ లేకపోవడంతో మహేందర్ కలత చెంది ఉరివేసుకున్నట్లు తెలిసింది. పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఎంజిఎం ఆసుపత్రికి తరలించినట్లు బంధువులు తెలిపారు.

# విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తా..

**- జిల్లాలో మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు**

**- కార్పోరేట్‌స్థాయికి మించి పాఠశాల నిర్మాణం**

**- భూమిపూజలో ఎంపీ కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నియోజకవర్గంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకవచ్చి విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం జఫర్‌గడ్ మండలం కొనాయిచలం గ్రామ సమీపంలో నిర్మించబోతున్న యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, తెలంగాణ ఈడబ్ల్యుఐడీసి ఎండీ గణపతిరెడ్డి లతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ప్రతీపేద కుటుంబానికి నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో సీఎంరేవంత్ రెడ్డి యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల భావనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న సంకల్పంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలల ద్వారా ఆధునిక తరగతి గదులు, డిజిటల్ బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, క్రీడా సౌకర్యాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు అందుబాటులోకి వస్తాయని, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనే సామర్థం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాసంస్థలపై ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని తెలిపారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఎంపీ అధికారులకు సూచించారు. అదేవిధంగా స్టేషన్‌ఘనపూర్ రైల్వేస్టేషన్‌లో పద్మావతి ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు.

**- విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తా..: ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యార్థులకు తోడ్పడే ఒక మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా, గర్వంగా ఉందని, విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు 200 కోట్ల రూపాయలతో అత్యాధునిక హంగులతో కార్పొరేట్ స్థాయిని మించేవిధంగా మన విద్యా సంస్థలు బ్రహ్మాండంగా ఉండబోతున్నాయని, పిల్లలకు, ఉపాధ్యాయులకు కావలసిన అన్ని వసతులతో పాఠశాలను నిర్మాణం చేసుకోబోతున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ల్యాబ్ లతో పాటు అన్ని రకాల వసతులు ఉంటాయని వెల్లడించారు.




యాంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 18నెలలలో పూర్తిచేసే విధంగా నిర్మాణపనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. 2027-28విద్యా సంవత్సరానికి నియోజకవర్గ ప్రజలకు బహుమతిగా అందించే విధంగా నిర్మాణం పూర్తిచేయాలన్నారు. ఈ భవనంలో నాలుగు గురుకులాలు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ పాఠశాలలు ఒకే చోట ఉండబోతున్నాయని తెలిపారు. నేను ఆడపిల్లల విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని కావున ఇక్కడ మనం ప్రారంభించుకునే ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆడపిల్లలకే కేటాయించాలని జిల్లా కలెక్టర్, ఎండీ లని కోరారు. ఈసారి జనగామ జిల్లా పదో తరగతి ఫలితాలలో మొదటి స్థానంలోరావాలని, ఆ దిశగా మేమందరం కూడా కలెక్టర్ కి సహకరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

**- సెంటర్‌ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవబోతున్న ఇంటిగ్రెటెడ్ పాఠశాల..: జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

యాంగ్‌ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలవబోతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జనగామ జిల్లాలో మొట్టమొదటగా ఇంటిగ్రెటెడ్ పాఠశాల మంజూరుకావడం ఎమ్మెల్యే కడియం శ్రీహరితోనే సాధ్యం అయ్యిందన్నారు. పేద కుటుంబాలను చెందిన ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ పిల్లలు ఒకే చోట చదువుకునే అవకాశం ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలతో కలగనుందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ఆర్డీవో వెంకన్న, ఈడబ్ల్యుఐడీసి, విద్యాశాఖ అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## చైనా మంజాను వాడొద్దని చెప్పండి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**




యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడండి చైనామాంజను వాడొద్దని చెప్పండి అనే నినాదం ద్వారా ప్లాస్టిక్ ఏరువేత కార్యక్రమాన్ని నిర్వహించారు. కేయూ పాలగమండలి సభ్యురాలు డాక్టర్ అనితరెడ్డి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రాధిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న తీవ్ర నష్టాలను వివరించారు. పండుగల కాలంలో ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్న చైనీస్ మంజా వినియోగానికి "నో" చెప్పాలని, మంజా వల్ల మనుషులకు, పక్షులకు, జంతువులకు జరుగుతున్న ప్రమాదాలను వివరిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. సురక్షితమైన, పర్యావరణ హితమైన సంప్రదాయ మంజాను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైవి.గణేష్ పురుషోత్తం శ్రవణ్ కుమార్ నరేష్ బిక్షపతి శ్యాంసుందర్ శర్మ జైశీలా, మరియం, అనిల్ తదితరులు చురుకుగా పాల్గొని పెద్ద ఎత్తున ప్లాస్టిక్‌ను సేకరించడంతో పాటు, "సే నో టు చైనీస్ మంజా" అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## నిధులు కేటాయించిన నాయిని రాజేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభివృద్ధి నిధులు 50లక్షల రూపాయలు రోడ్డు మరమ్మత్తు కేటాయించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయం రాజేందర్ రెడ్డికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ విభాగాధిపతి ఫ్లయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. అజ్మీరా రమేష్, అధ్యాపకులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సంక్రాంతి సెలవుల్లో దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



రానున్న సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్‌లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగు వారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. సంక్రాంతి సెలవుల సమయంలో దొంగతనాలతో పాటు చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలోకి చొరబడి నేరాలకు పాల్పడే ప్రయత్నాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గతంలో నేరాలు నమోదైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి లైటింగ్ ఉండేలా ప్రజలు చూసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఉన్న వారు అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఇళ్ల చుట్టూ తిరుగుతూ సమాచారం సేకరిస్తున్నట్లు అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే పండుగల సమయంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు వాహనాలకు తాళాలు సరిగా వేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. సంక్రాంతి పండుగల సమయంలో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజల అప్రమత్తత, పోలీస్ శాఖ సహకారంతోనే జిల్లా వ్యాప్తంగా నేరరహిత వాతావరణంలో శాంతియుతంగా, సురక్షి తంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సూచించారు.

## కేయూ అథ్లెటిక్ పురుషుల మహిళల జట్ల ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 10 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కేయూ మహిళల పురుషుల అథ్లెటిక్ జట్లను ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్స్‌లో జరిగే పోటీలలో ఈ జట్లు పాల్గొంటాయని వారు తెలిపారు.



## బీజేపీ, బీఆర్ఎస్ విధానాలపై ఎమ్మెల్యే నాయిని తీవ్ర విమర్శలు

జనవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ డీసీసీ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకంపై కక్షసాధింపు చర్యలకు పాల్పడడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమన్నారు. పేదల కోసం రూపొందించి అమలు చేస్తున్న పథకాలను నిర్వీర్యం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టంగా వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాది కుటుంబాలు జీవనాధారం పొందుతున్నాయని, అలాంటి పథకాలను అడ్డుకోవడం పేదల పాలిట శాపంగా మారుతుందన్నారు. పథకాల పేర్లు మార్చాలనే నెపంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం బీజేపీ చేస్తోందని విమర్శించారు. అసలు సమస్య పరిష్కారం కాకుండా పేర్ల రాజకీయాలు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతోందని చెప్పారు. గ్రామాల్లో పనులు నిలిచిపోవడంతో కూలీలు, పేద కుటుంబాలు తీరని అన్యాయాన్ని ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్ర శూన్యమని, ఇప్పుడు కూడా దేశ అభివృద్ధికి ఉపయోగపడే



కార్యక్రమాలను అడ్డుకోవడమే వారి విధానంగా మారిందన్నారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను తుంగలో తొక్కుతూ, అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీఏ యాక్ట్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలు అందరికీ తెలుసని, అలాంటి చట్టాలను కూడా బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. బీజేపీతో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పట్ల చేసిన ద్రోహాలను ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ నాయకులు కర్తవ్యంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నిజంగా అభివృద్ధి జరిగితే, ఇతర రాష్ట్రాలతో పోల్చి చూపాలని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకే రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు జరగాల్సి ఉందని, ఆ హామీల అమలుపై కేంద్రం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పదేళ్లు గడిచినా మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలకు సన్నాహాలు,

ప్రభాతవార్త సుబేదారి:

హనుమకొండ జిల్లాలో శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం, పద్మశాలి పరపతి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 21 (బుధవారం) కాజీపేట సోమిడిలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జనవరి 21న ఉదయం 9 గంటలకు సోమిడి మార్కండేయ గుడిలో స్వామివారికి అభిషేకం, హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు సోమిడి గుడి నుంచి భారీ శోభాయాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర సాయంత్రం 5 గంటలకు కాజీపేట సోమిడి గుడి నుంచి ప్రారంభమై, కాజీపేట చౌరస్తా, నిట్, ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్, నక్కలగుట్ట, మార్కాజీ స్కూల్, అశోక జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా చారిత్రాత్మక వేయిస్తంభాల గుడి వద్ద శోభాయాత్ర ముగుస్తుంది. ఈ జయంతి ఉత్సవాలకు పద్మశాలి కుల బాంధవులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని అఖిల భారత తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, పరపతి సంఘాల జేఏసీ కన్వీనర్ వైద్యం రాజగోపాల్, ప్రోగ్రాం కన్వీనర్ గుర్రపు కోటేశ్వర్ సంయుక్తంగా ఒక ప్రకటనలో కోరారు. పరపతి సంఘం అధ్యక్షులు గుర్రపు కోటేశ్వర్, కాజీపేట సంఘం నుంచి దేవులపల్లి సదానందం, మీడియా కార్యదర్శి పులికంటి రాజేందర్, తుమ్మ శ్రీనివాస్, రెడ్డి కాలనీ సంఘం నుంచి దుంపేటి నరేందర్, పద్మబ్రహ్మణ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు క్రిష్ణ శాస్త్రి, పూజారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ టార్చ్ ర్యాలీ

ప్రభాతవార్త సుబేదారి

:గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2025 రెండవ ఎడిషన్ టార్చ్ ర్యాలీ ముగిసింది. రెండు రోజులుగా హనుమకొండ జిల్లాలోని 13 మండలాలలో టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి మండలంలో ర్యాలీకి అద్భుత స్పందన వచ్చింది. రెండు రోజులపాటు ఈ టార్చ్ ర్యాలీలో హనుమకొండ జిల్లా యువజన, క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ స్వయంగా పాల్గొని పర్యవేక్షి ంచి పలువురికి స్ఫూర్తిగా నిలిచారు. గురువారం 8 మండలంలో నిర్వహించగా, శుక్రవారం మిగతా ఐదు మండలాల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రతి గ్రామంలో స్థానిక ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ , అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫిజికల్ డైరెక్టర్లు, సీనియర్ క్రీడాకారులు టార్చ్ రాలీ కి స్వాగతం పలికారు. దీంతో ఎక్కడ చూసినా క్రీడా పండుగ వాతావరణం గా మారింది. శుక్రవారం ఉదయం 9 గంటలకు కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో టార్చ్ ర్యాలీ ప్రారంభం కాగా, గూడూరు, లక్షీ మ్మపూర్, శనిగరం, నడికూడ, పరకాల, కామారెడ్డి పల్లి, శాయంపేట, ఆరేపల్లి, తిరుమలగిరి ఆత్మకూరు, గూడెప్పాడ్, ఊరుగొండ, ఒగ్లాపూర్, దామెర, ఆరేపల్లి ములుగు రోడ్డు మీదుగా టార్చ్ ర్యాలీ తిరిగి హనుమకొండ లోని జె ఎన్ ఎస్ స్టేడియానికి చేరుకుంది. ముఖ్యంగా నడికుడ మండలంలో అదనపు కలెక్టర్ రవి టార్చ్ ర్యాలీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల



మంచి నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ కు చాలామంది అలవాటు పడి చాలామంది వ్యసనాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా ముందుండి స్వయంగా టార్చ్ ర్యాలీని నడిపిస్తున్న హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోత అశోక్ కుమార్ ను అభినందించారు. జిల్లా వ్యాప్తంగా పలు మండలాలు జరిగిన ర్యాలీలో దాదాపు 5 వేల మంది క్రీడాకారులతోపాటు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, సర్పంచులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, కోచ్ లు, పీఈటీలు, పీడీలు, క్రీడా సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు

కాజిపేట్ మండల్ జనవరి10(ప్రభాతవార్త) 21 (బుధవారం)

కాజీపేట సోమిడిలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించనున్నారు. జనవరి 21న ఉదయం 9 గంటలకు సోమిడి మార్కండేయ గుడిలో స్వామివారికి అభిషేకం, హోమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు సోమిడి గుడి నుంచి భారీ శోభాయాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర సాయంత్రం 5 గంటలకు కాజీపేట సోమిడి గుడి నుంచి ప్రారంభమై, కాజీపేట చౌరస్తా, నిట్, ఫారెస్ట్ ఆఫీస్ జంక్షన్, నక్కలగుట్ట, మార్కాజీ స్కూల్, అశోక జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా చారిత్రాత్మక వేయిస్తంభాల గుడి వద్ద శోభాయాత్ర ముగుస్తుంది. ఈ జయంతి ఉత్సవాలకు పద్మశాలి కుల బాంధవులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలని అఖిల భారత తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనందం, పరపతి సంఘాల జేఏసీ కన్వీనర్ వైద్యం రాజగోపాల్, ప్రోగ్రాం కన్వీనర్ గుర్రపు కోటేశ్వర్ సంయుక్తంగా ఒక ప్రకటనలో కోరారు. పరపతి సంఘం అధ్యక్షులు గుర్రపు కోటేశ్వర్, కాజీపేట సంఘం నుంచి దేవులపల్లి సదానందం, మీడియా కార్యదర్శి పులికంటి రాజేందర్, తుమ్మ శ్రీనివాస్, రెడ్డి కాలనీ సంఘం నుంచి దుంపేటి నరేందర్, పద్మబ్రహ్మణ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు క్రిష్ణ శాస్త్రి, పూజారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడోత్సవాలు ప్రారంభం.

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే గ్రౌండ్స్ లో ఆదివారం రోజు ఉదయం ఖోఖో జాతీయ సీనియర్ క్రీడోత్స వాలు ప్రారంభం కానున్నట్లు తెలంగాణ ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, ఖో ఖో ఎథిక్స్ కమిటీ కన్వీనర్ ,ఆయిల్ ఫైడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఈ జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడోత్స వాలను నిర్వహించనున్నారు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి తో పాటు జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి పాల్గొననున్నారు ఈ క్రీడోత్స వాలకు దేశం నుండి 37 పురుషుల జట్లు 36 మహిళా జట్లు తోపాటు సర్వీసెస్ జట్లు కలుపుకొని ని 79 జట్లు ఈ క్రీడోత్స వాల్లో పాల్గొననున్నారు ఈ క్రీడోత్స వాలకు విచ్చేస్తున్నా క్రీడాకారులు కోచ్ మేనేజర్లకు సాయక సిబ్బందికి టెక్నికల్ , అఫీషియల్స్ కు తగు వసతి గృహాలు సిద్ధం చేశారు క్రీడాకారులు నాలుగు రోజులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలను సమకూర్చారు జంగా రాఘవరెడ్డి తన ఇలాకాలో జాతీయ క్రీడోత్స వాలు నిర్వహించనున్న సందర్భంగా ఈ క్రీడోత్స వాలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు క్రీడాభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ క్రీడోత్స వాలను దిగ్విజయంగా నిర్వహించాలని కంకణం కట్టుకున్నారు ఈ క్రీడోత్స వాలను వీక్షి ంచేందుకు వరంగల్ హనుమకొండ కాజీపేట ప్రజలు ఎదురుచూస్తున్నట్లు క్రీడాభిమానులు తెలియజేశారు .

## అదృశ్యంమైన మహిళలను సోదరుడికి అప్పగించిన కాజీపేట జిఆర్‌పి పోలీస్

కాజిపేట్ మండల్ జనవరి10(ప్రభాతవార్త)

కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ నెం.1లో తనిఖీ చేస్తున్నప్పుడు శనివారం రోజు మధ్యాహ్నం 13:00 గంటలకు, ఒక మహిళ అనుమానాస్పదంగా కనిపించింది. ఆమెను విచారించగా, ఆమె తన పేరు“గరిమా సింగ్, తండ్రి పేరు శారదా బఖాస్ సింగ్, వయస్సు:19 సంవత్సరాలు, చిరునామా:ఇంటి నెం:6/3, మాయావతి కాలనీ, ఐఐఎం రోడ్, సెహ్రమగౌధి, ముబారక్‌పూర్, లక్నో, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం“అని వెల్లడించింది. ఇంకా ఆమె మాట్లాడుతూ, పై మహిళ తన తల్లిదండ్రులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్వచ్ఛందంగా ఇంటి నుండి వెళ్లిపోయిందని, ఈ విషయమై ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బక్షి కా తలాచ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం: 03/2026 కింద మహిళ అదృశ్యం కేసు నమోదు చేయబడిందని తెలిపింది. తదుపరి, ఆ మహిళను సురక్షి తమైన సంరక్షణ కోసం హనుమకొండలోని సఖీ కేంద్రానికి అప్పగించారు.. ఆమె సోదరుడు సఖీ కేంద్రానికి రాగా, సఖీ కేంద్రం, జిఆర్‌పి సిబ్బంది ఆ మహిళను ఆమె సోదరుడికి అప్పగించారు.

## జాతీయ సీనియర్ ఖోఖో క్రీడోత్సవాలకు ముస్తాబ్ అయినా కాజీపేట రైల్వే స్టేడియం

కాజిపేట్ మండల్ జనవరి10(ప్రభాతవార్త)

36 రాష్ట్రాల జట్లు తో పాటు సర్వీసెస్ జట్టు పాల్గొననున్నాయి. ఖో ఖో జాతీయ సీనియర్ క్రీడోత్స వాలుముస్తాబ్ అవుతున్న కాజీపేట రైల్వే గ్రౌండ్స్ ముఖ్య అతిథి గా పాల్గొనను క్రీడామంత్రి వాకాటి.శ్రీహరి, కాజీపేట రైల్వే గ్రౌండ్స్ లో 11 వ తారీకు ఖోఖో జాతీయ సీనియర్ క్రీడోత్స వాలు ప్రారంభం కానున్నట్లు తెలంగాణ ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, ఖో ఖో ఎథిక్స్ కమిటీ కన్వీనర్ ,ఆయిల్ ఫైడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఈ జాతీయ సీనియర్ ఖో ఖో క్రీడోత్స వాలను నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి తో పాటు జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి పాల్గొననున్నారు. ఈ క్రీడోత్స వాలకు దేశం నుండి 37 పురుషుల జట్లు 36 మహిళా జట్లు తోపాటు సర్వీసెస్ జట్లు కలుపుకొని ని 79 జట్లు ఈ క్రీడోత్స వాల్లో పాల్గొననున్నారు. ఈ క్రీడోత్స వాలకు విచ్చేస్తున్నా క్రీడాకారులు కోచ్ మేనేజర్లకు సాయక సిబ్బందికి టెక్నికల్ , అఫీషియల్స్ కు తగు వసతి గృహాలు సిద్ధం చేశారు క్రీడాకారులు నాలుగు రోజులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలను సమకూర్చారు జంగా రాఘవరెడ్డి తన ఇలాకాలో జాతీయ క్రీడోత్స వాలు నిర్వహించనున్న సందర్భంగా ఈ క్రీడోత్స వాలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఉమ్మడి వరంగల్ జిల్లా అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు క్రీడాభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ క్రీడోత్స వాలను దిగ్విజయంగా నిర్వహించాలని కంకణం కట్టుకున్నారు తెలియజేశారు.